నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 22 మార్చి 2024 | పేజీలు 10

### తిరుణాల ఉత్సవాల్లో
# కనిపించని ఉత్సాహం...
### ప్రజల్లో నిరుత్సాహం



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని అతి పురాతనమైన శ్రీ లక్ష్మీ చెన్నకే స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్న తరుణంలో ఎన్నికల కోడ్ రావడంతో ప్రజల్లో మరింత నిరుత్సాహం నెల కొనింది. బ్రహ్మోత్సవాలు 11 రోజుల పాటు నిర్వహించే ఉత్సవాలు. నేడు ఎన్నికల కోడ్ సందర్భంగా భక్తుల్లోనూ నిరుత్సాహం నింపుతుంది ముఖ్యంగా ప్రత్యేక ఉత్సవాలు 11 రోజులు పాటు జరుగుతున్న సమయంలో ఆర్కే స్ట్రా పాటల ప్రోగ్రాం తో పాటు వివిధ ప్రోగ్రాంలో నిర్వహించేవారు. ప్రస్తుతం ఆ కార్యక్రమం కాస్త లేకపోవడంతో ప్రజలు ఆనం దాలకి దూరమైనట్లు తెలు స్తుంది. యాడికి లో తిరణాలం టే చుట్టుపక్కల గ్రామాలే కాదు అనంతపురం, బెంగళూరు, హైదరాబాద్ కర్నూల్ తో పాటు వివిధ జంట నగరాల ప్రజలు కూడా చెన్నకేశవ స్వామి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. మండలంలోని యాడికి లో తిరణాలంటే ఆశ మాస కాదు కొత్త అల్లుళ్ళ,

మిగతా 2లో



### మీకు సేవ చేయడానికి
# వచ్చా...ఆశీర్వదించండి
**వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్.మక్బూల్**

రాష్ట్రంలోని పేదల కోసం పోరాడుతూ పెత్తందారులతో యుద్ధం చేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేస్తున్నానని వచ్చే ఎన్నికల్లో తనను ఆదరించి, ఆశీర్వదించాలని, కదిరి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్ ప్రజలను కోరారు.

**తలుపుల, మేజర్ న్యూస్ :** గురువారం మండల పరిధిలోని వేపమానిపేట పంచాయతీలో గంజివారి పల్లి, బోయపల్లి, కొత్తపూలవాండ్ల పల్లి, గుర్రంగుండ్ల వారి పల్లి గ్రామాలలో స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగనన్నను రెండవసారి ముఖ్య మంత్రిని చేసుకోవాలని తెలిపారు. నియోజకవర్గంలో అభివృద్ధి జరగాలంటే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని గెలిపించండన్నారు. రాష్ట్రాభివృద్ధి నిరోధకులతో నిరంతరం పోరాడుతున్న సంక్షేమ ప్రదాత జగనన్నకు మనమందరం అండగా నిలబడాలనీ కోరారు. 14 ఏళ్ల బాబు పాల నలో వ్యవస్థలను, మీడియాను మేనేజ్ చేయడం తప్ప రాష్ట్ర ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. ఇంటి వద్దకే పథకాలు అందించే జగన్మోహన్ రెడ్డి పాలనకు చంద్రబాబు

02



### అధికార పార్టీని దీటుగా
# ఎదురుకుందాం

- పార్టీ విజయానికి టిడిపి శ్రేణులే కీలకం
- రానున్న ఎన్నికలు ధైర్యానికి ప్రతీక
- అధికార పార్టీ బరితెగింపులపై దృష్టి పెట్టండి
- ఎన్నికల నియమావళిని ప్రతి ఒక్కరూ తెలుసుకోండి
- ఎక్కడ ఏ చిన్న తప్పు ఉన్న అధికారులకు ఫిర్యాదు చేయండి
- ఇక నుంచి ప్రచారాన్ని వేగవంతం చేద్దాం
- పార్టీ శ్రేణులకు మాజీ మంత్రి పరిటాల సునీత పిలుపు

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో వైసిపి నాయకుల బరితెగింపు కనిపిస్తే వెంటనే ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత సూచించారు. రాప్తాడు నియోజకవర్గ తెదేపా కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులతో అనంతపురం క్యాంప్ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఎన్నికల షెడ్యూల్ వచ్చిన నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఇకనుంచి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ముఖ్యంగా ప్రచార కార్యక్రమానికి మనకు చాలా సమయం దొరికిందని.. ఇక ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ఉండి ప్రచారం నిర్వహించాల న్నారు. ఈ సందర్భంగా బాబు

03



### ప్రజా సమస్యలు తెలుసుకున్న
# వాడే నాయకుడు...
**53 రోజులే గడువుంది : జేసీ ప్రభాకర్ రెడ్డి**

**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చౌడేశ్వరి కళ్యాణ మండపంలో గురువారం తాడపత్రి సీనియర్ నాయకుడు మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి సమన్వయ సమావేశం ఏర్పాటు చేశారు. అందులో జెసి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలు సమస్యలు తెలుసుకోవాలని అప్పుడే నాయకుడు అవుతాడు అన్నాడు ప్రజలకు మరింత దగ్గర కావాలని 53 రోజులే ఎన్నికలు దగ్గరలో ఉన్నాయన్నారు. వివిధ గ్రామాల్లో ప్రజలు తెలుసుకోవాలని ఎన్నికల అనంతరం వాటిపై దృష్టి పెట్టాలని కార్యకర్తలకు సూచించారు. ప్రజల్ని నిర్లక్ష్యంగా చూడొద్దని వారు ఓటే మన ఆయుధమన్నారు ముఖ్యంగా కార్యకర్తలు గ్రామాల్లో ప్రచారం

మిగతా 02

### ఎన్నికల వేళ... జిల్లాలో పోలీసుల
# విస్తృత తనిఖీలు

**జిల్లా ఎస్పీ ఆదేశాలతో ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, వాహనాలలో క్షుణ్ణంగా సోదాలు**



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** సార్వత్రిక ఎన్నికలు-2024 పురస్కరించుకుని ఈ రోజు జిల్లా వ్యాప్తంగా పోలీసులు ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ మేరకు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లాలో మోహరించిన కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో పాటు స్థానిక పోలీసులు తనిఖీలు ముమ్మరం చేశారు. జిల్లాలోకి మరియు పట్టణాలలోకి ప్రవేశించే మార్గాల్లో చెకిం గులు కొనసాగుతున్నాయి. ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో జల్లెడ పట్టారు. అంతేకాకుండా... రహదారులు, ప్రధాన కూడళ్లలో వెళ్తున్న బస్సులు, లారీలు, కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు... ఇలా ఏ వాహనాన్ని వదలకుండా తనిఖీలు చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా సరైన ఆధారాలు చూపించకుండా తరలించే నగదు, నగలు, ఇతరత్రా సొత్తులపై నిఘా వేశారు. ఎన్నికల నిబంధనల మేరకు రూ. 50 వేలకు మించి నగదు తీసుకువెళ్లరాదని, పెద్ద మొత్తంలో నగదు, ఆభరణాలు ఉంటే తప్పనిసరిగా వెంట సంబంధిత పత్రాలు ఉండాలని ప్రజలకు సూచించారు.



### హంస వాహనంపై
# శ్రీవారు



**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీమత్ కదిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలలో భాగంగా గురువారం రాత్రి శ్రీవారు హంస వాహనంపై తిరుమాడ వీధులలో భక్తులకు దర్శనమి చ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించిన అనం తరం హంస వాహ నంపై శ్రీవారు ఊరేగిం పు నిర్వహించారు. శ్రీవారిని దర్శించుకుని భక్తులు పునీతుల య్యారు. ముక్కోటి దేవతలు తమ వంతు సహకారాన్ని బ్రహ్మోత్స వాలకు అందించే ప్రక్రియలో భాగంగా బ్రహ్మ తన వాహన మైన హంస శ్రీవారికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పంపినట్లు భక్తుల విశ్వాసం. పాలలో ఉన్న నీటిని హంస వేరు చేసినట్లు తనను దర్శించుకున్న వారిలో స్వామివారు చెడును తొలగించి మంచిని సంప్రాప్తిస్తారని ప్రతీతి. హంస వాహనం సందర్భంగా కదిరి పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తు లు తెరల వచ్చి స్వామి వారిని దర్శిం చు కోవడం జరిగింది. హంస వాహనం సందర్భంగా కదిరి డిఎస్పి శ్రీలత ఆధ్వ ర్యంలో పోలీసులు బందో బస్తు చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ శ్రీనివాసరెడ్డి , ప్రధాన అర్చకులు ఏవీ నరసింహా చార్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం కూల్చివేత ఘటనపై పోలీసుల తక్షణ చర్యలు

**కేసు నమోదు చేసిన అనంతపురం నాల్గవ పట్టణ పోలీసులు**

**రాజకీయ పార్టీలు లేదా గ్రూపుల మధ్య విద్వేషాలు/అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోం**

**అనంతపురం నాల్గవ పట్టణ సి.ఐ ఆర్.ప్రతాప్ రెడ్డి**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** స్థానిక చంద్రబాబు కొట్టాలలోని ప్రధాన రహదారిపై ఉన్న దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహాన్ని గుర్తు తెలియని దుండగులు నిన్న రాత్రి పొద్దుపోయాక కూల్చివేశారు. ఈ విషయం తెలిసిన వెంటనే నాల్గవ పట్టణ సి.ఐ ఆర్. ప్రతాప్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు ఈరోజు ఉదయం ఘటనా స్థలానికి వెళ్లారు. విగ్రహం కూల్చివేత ఘటనపై ఆరా తీశారు. కూల్చివేత సమయంలో ప్రత్యక్షంగా చూసిన వ్యక్తుల కోసం పరిసర ప్రాంతంలో విచారించారు. ఈ ఘటనపై నాల్గవ పట్టణ పోలీసు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు పాల్పడిన వారిని తేల్చే పనిలో నిమగ్నమయ్యారు. రాజకీయ పార్టీలు లేదా గ్రూపుల మధ్య విద్వేషాలు/అలజడులు సృష్టించే వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించబోమని సి.ఐ ఆర్ ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు.

# ఎన్నికల ప్రవర్తనా (ఎంసిసి) నియమావళి అమలుపై సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు గురువారం తహశీల్దారు హరినాథ్ రావు, ఎంపిడిఓ సుబ్బ రాజు, ఎస్సై శివ అధ్వర్యంలో సెక్టోరియల్ ఆఫీసర్స్‌లతో త్వరలో జరుగబోవు సాధారణ ఎన్నికల నిర్వహణ లో భాగంగా సమస్యాత్మక పోలింగ్ బూత్ లు మరియు శాంతి భద్రతలకు విఘాతం కల్గించు పోలింగ్ కేంద్రాల వివరాలను మరియు ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎంసిసి) అమలు పై సమీక్షించడమైనది. ఈ కార్యక్రమంలో విస్తరణ అధికారి మాధవ రెడ్డి, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ దామోదరయ్య, పిఆర్ఏఈ సుధాకర్, మండల వ్యవసాయధికారి పృథ్వీ సాగర్, మండల విద్యా శాఖ అధికారి-2 హరికృష్ణ పాల్గొనడం జరిగినది.

# నేల చూపు చూస్తున్న నిఘానేత్రాలు



**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** విడపనకల్లు మండల కేంద్రంలోని పలు కూడలిలో అమర్చిన సీసీ కెమెరాలు నేలచూపు చూస్తున్నాయి. ఎన్నికల వేళ నేషనల్ హైవే రోడ్డుపై నిత్యం వేల సంఖ్యలో వాహనాలు ప్రయాణిస్తున్న ఏదో ఒకచోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. గ్రామాల్లో పలు కూడలిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు మరమ్మత్తులకు నోచుకోక నేలచూపు చూస్తూ ఉన్నాయి. నిఘా నేత్రాలుగా పనిచేయాల్సిన సీసీ కెమెరాలు నేల చూపు చూడ్డంపై పలువురు ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

# మండల కార్యకర్తల ఆత్మీయ సమావేశం



**డి హీరేహల్ / బొమ్మనహల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఉద్దేహల్ గ్రామంలో వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గం అబ్జర్వర్ ఎంఆర్‌సి రెడ్డి, పామిడి వీరాంజనేయులు, గౌని ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఎంఆర్‌సి రెడ్డి మాట్లాడుతూ 2024 లో జరిగిపోయే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పని చేసి రాయదుర్గం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డిని గెలిపించాలని మండల వైసీపీ నాయకులకు ప్రజా ప్రతినిధులకు దిశ నిర్దేశం చేశారు. మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ కుల మత పార్టీ ప్రాంత భేదాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డికే దక్కుతుందని కార్యకర్తల సమావేశంలో మెట్టు గోవింద రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, మండల వైఎస్ఆర్సిపి నాయకులు, సర్పంచ్లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆడ, మగ ఇద్దరు సమానమే అనే భావన కలిగి ఉండాలి

**గర్భవతులకు లింగ వివక్ష పై అవగాహన కార్యక్రమం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత సమాజంలో మగ బిడ్డతో పాటు ఆడబిడ్డ సమానం అన్న భావన ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని, లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని వైద్యాధికారి డాక్టర్ సర్దార్ వలి తెలిపారు. గురువారం నియోజకవర్గ పరిధిలోని వజ్రకరూరు మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ సర్దార్ వలి ఆధ్వర్యంలో గర్భవతులకు లింగ వివక్షత నిర్మూలనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు జరిపారు. వైద్యాధికారి మాట్లాడుతూ ఆడ, మగ ఇద్దరూ సమానమే అని, సమాజంలో లింగ వివక్షతకు చోటు లేదని, మగ బిడ్డతో సమానంగా ఆడబిడ్డలు పెంచి, పోషించే, చదివించి ఆమెను తన కాళ్లపై తాను నిలబడేటట్లు చేయాల్సిన బాధ్యత కుటుంబం, సమాజంపై ఉందన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చట్టరీత్యా నేరమని, అలాంటివి చేసిన, చేయించుకున్నా, ప్రోత్సహించినా అలాంటి వారికి ఐదేళ్ల జైలు శిక్షతోపాటు రూ 10 జరిమానా తప్పదని హెచ్చరించారు. నేటి ఆడ పిల్ల.. రేపటి అమ్మ.. ఆడబిడ్డను రక్షిద్దాం.. ఆడబిడ్డలు ఎదగనిద్దాం, చదవనిద్దాం, లింగ వివక్షత నిర్మూలన, సమాజాభివృద్ధికి తోడ్పాటు అన్న నినాదాలతో అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ పవన్ కుమార్ రెడ్డి, ఆరోగ్య విస్తరణ అధికారి గురు ప్రసాద్, ఆరోగ్య విద్యా బోధకులు సత్యనారాయణ, సూపర్వైజర్ నాగ శంకర్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు, గర్భవతులు పాల్గొన్నారు.

# ఆర్ వి. ప్రసాద్ మరణం తీరని లోటు..

**లలిత కళా పరిషత్ కార్యదర్శి లాయర్ పద్మజ**



ఆర్వి ప్రసాద్ (ఫైల్ ఫోటో)

**అనంతపురం విద్య,మేజర్ న్యూస్ :** విశ్రాంత ఏసిడిఓ, లలిత కల పరిషత్ సంయుక్త కార్యదర్శి ఆర్వి ప్రసాద్ మృతి తీరని లోటని లలిత కళాపరిషత్ కార్యదర్శి లాయర్ పద్మజ పేర్కొన్నారు. పలు సాంఘిక నాటకాల్లో ఆయన ధరించిన పాత్రలకు విశేష ఆదరణ లభించిందని, కల్లూరు సుబ్బారావు అవార్డు గ్రహీత ఆర్ వి ప్రసాద్ లలిత కళా పరిషత్ అభివృద్ధికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. లలిత కళా పరిషత్ తరపున సంతాప తీర్మానం చేసినట్లు కార్యదర్శి పద్మజ తెలిపారు. ఆయన ఆత్మకు శాంతి కలగాలని ప్రార్థించారు.

# రేపు భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణంలోని మూడవ వార్డు జోగప్ప కట్ట వీధిలో రేపు భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులు విశ్రాంత ఉపాధ్యాయులు తమ్మన్న, సూపర్ మార్కెట్ నిర్వాహకులు రాజు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం అంబేద్కర్ యువజన సంఘం ప్రతినిధులతో కలిసి వారు విలేకరులతో మాట్లాడారు. భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ మేధావి డాక్టర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ కు విద్యావేత్తలు, మేధావులు హాజరుకానున్నట్లు తెలిపారు. దేశానికి గొప్ప గ్రంథం మహాభారతం లాంటి రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ అంబేద్కర్ అని వారు కొనియాడారు. రాజ్యాంగం ద్వారా అణగారిన వర్గాలకు సర్వహక్కులు కల్పించిన అంబేద్కర్ కు మనమందరం రుణపడి ఉన్నామని, ఆయన స్ఫూర్తిని కొనసాగిస్తామని తెలిపారు. విగ్రహావిష్కరణకు అన్నివర్గాల ప్రజలు తరలివచ్చికార్యక్రమాన్నిజయప్రదంచేయాలని పిలుపునిచ్చారు.

## ప్రైవేట్ కోచింగ్ సెంటర్లపై

# చర్యలు తీసుకోవాలి..

**పేరెంట్స్ అసోసియేషన్..**

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్న ప్రైవేట్ కోచింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని ఆల్ ఇండియా పాఠశాలల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మద్దెలచెరువు వెంకీ డిమాండ్ చేశారు. అనంతపురం శ్రీ సత్య సాయి జిల్లాలో అనేక ప్రైవేట్ కోచింగ్ సెంటర్లలో ఎంసెట్ నీట్ పాలీసెట్ ఏపీఆర్జేసీ ఆర్జిటిసెట్ కోచింగ్ పేర్లతో నెలకు 20,000 నుంచి 30 వేల వరకు వసూలు చేస్తూ ఎలాంటి మౌలిక వసతులు లేకుండా ప్రభుత్వ ఉపాధ్యాయులతో బోధన చేస్తూ విద్యార్థులు, తల్లిదండ్రులకు బిల్లు రసీదు కూడా ఇవ్వడం లేదని ఆరోపించారు. ఇలాంటి కోచింగ్ సెంటర్లపై ప్రభుత్వ ఉన్నతాధికారులు జిల్లా కలెక్టర్, డి ఈ వై ఈ, బిఈఓ లు శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని మద్దెల చెరువు వెంకీ, ఎస్సీ ఎస్టీ వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ సాకే అనిల్ శేఖర్ సంతోష్ నాయక్ డిమాండ్ చేశారు.

# తిరుణాల ఉత్సవాల్లో కనిపించని ఉత్సాహం...

మొదటి పేజీ తరువాయి

కొత్త కోడలు బంధువులతో జన సంద్రంలో రథోత్సవం నిర్వహించారు. ఈ రథోత్సవంలో ఉత్సాహం కనిపించలేదని ప్రజలు బహిరంగంగానే చెప్తున్నారు. ఇది నాయకుల లోపమా లేక ఎన్నికల కోడ్ ప్రభావమా ఏది ఏమైనా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి తిరుణాల లో ఉత్సాహం కనిపించలేదని ప్రజల బహిరంగంగా విమర్శిస్తున్నారు. ఇందుకు నాయకులు ఒక్కింత ఆలోచన చేసి ముందడుగు వేస్తే సమస్య తీరుతుందేమోనని ప్రజలు భక్తులు విమర్శిస్తున్నారు.

# మీకు సేవ చేయడానికి వచ్చా... ఆశీర్వదించండి

మొదటి పేజీ తరువాయి

జన్మభూమి కమిటీలకు తేడాను గమనించి ప్రజలు నిర్ణయం తీసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి, లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లింగాల లోకేశ్వర్ రెడ్డి, జడ్పీటీసీ గిరిధర్ రెడ్డి, ఎంపీపీ రఫీ నాయక్, కన్వీనర్ ఫయాజ్, అవుల వివేకానంద రెడ్డి, ఎంపీటీసీ రఘు రాములు, మండల వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

**కళ్ళు మూసుకున్న విద్యాశాఖ అధికారులు**

**పిడిఎస్‌యు జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్**



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం పట్టణంలో విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే ముందస్తు అడ్మిషన్ చేస్తున్నా కార్పొరేట్, ప్రైవేటు స్కూళ్లలో విద్యార్థినీ విద్యార్థుల తల్లిదండ్రులకు మాయ మాటలు చెప్పి ధనర్జననే ధ్యేయంగా విద్య హక్కు చట్టాలను తుంగలోకీ తొక్కుతూ ప్రభుత్వ నియమ నిబంధనలను ఏమాత్రం కూడా పట్టించుకోకుండా తమ ప్రైవేట్ పాఠశాలల్లోనే మంచి విద్యాబోధన దొరుకుతుందని రాయదుర్గం, కణేకల్, హీరెహాల్, గుమ్మగట్ట, బొమ్మనహాల్ ఆయా మండల పరిధి వ్యాప్తంగా ప్రచారం చేస్తున్నారని పిడిఎస్యు జిల్లా అధ్యక్షులు మర్యాద ప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ఎండాకాలం సెలవులు అనంతరం నిర్వహించాల్సిన అడ్మిషన్లు ఇప్పుడే ప్రైవేట్ పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ప్రైవేట్ అడ్మిషన్ల పై విద్యాశాఖ అధికారులు ఏ మాత్రం నిమ్మకు నీరు ఎత్తినట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. కణేకల్ మండలం విద్యాశాఖ అధికారులు ఉన్నారా లేదా అనేది అంతు పట్టడం లేదు అంతుచిక్కడం లేదు ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు కళ్ళు తెరిచి ప్రైవేట్ కార్పొరేట్ కళాశాలలపై తక్షణమే చర్యలు తీసుకోవాలనీ ప్రగతి శీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాం. లేనిపక్షంలో ఉద్యమాలతో ప్రత్యక్ష ఆందోళనకు ప్రైవేట్ పాఠశాలలపై దిగుతామని ఈ సందర్భంగా హెచ్చరిక చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం జిల్లా ఉపాధ్యక్షులు మల్లెల ప్రసాద్, పిడిఎసుయూ నాయకులు విజయ్, చిన్న, నాగరాజు, ప్రశాంత్, విజయ్, భరణి, మల్లెల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి... మరిన్ని పథకాలు వస్తాయి



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల పరిధిలోని కూర్మాజీపేట పాచారు మేకల పల్లె గ్రామాల్లో గురువారం తాడిపత్రి వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి తనయుడు హర్షవర్ధన్ రెడ్డి జోరుగా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటింటికి తిరుగుతూ ఫ్యాను గుర్తుకు ఓటు వేయండి మరిన్ని పథకాలను వస్తాయని జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న ప్రతి మంచిపనుకు మనం తోడు ఉందాం అంటూ ప్రచారాన్ని సాగించారు. ఈ కార్యక్రమంలో యాడికి వైఎస్ఆర్సిపి నాయకులు బాల రమేష్ బాబు, వెన్నపూస వెంకటరామిరెడ్డి, బోగాల కట్ట బ్రహ్మానందరెడ్డి, రాయల్ చెరువు తలారి నాగేష్, చందన, శివారెడ్డి, డిప్పుల శంకర్, రవి శంకర్ రెడ్డి, కొండారెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ మండపం ప్రారంభోత్సవానికి కనేకల్ బలిజ కులస్తులకు ఆహ్వానం

## గుంతకల్లు బలిజ సంఘం నాయకులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** మార్చి 30వ తారీఖున గుంతకల్ పట్టణం నందు శ్రీకృష్ణదేవరాయల బలిజ కళ్యాణ మండపం మరియు శ్రీనివాస్ కళ్యాణం గుంతకల్ బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమానికి తరలిరావాలని కనేకల్ బలిజ సంఘం నాయకులను గురువారం ఆహ్వానించారు. ఈ సందర్భంగా గుంతకల్లు బలిజ సంఘం అధ్యక్షులు పూలరమణ మాట్లాడుతూ ఈ నెల 30న గుంతకల్ బలిజ కళ్యాణ మండపం ప్రారంభోత్సవం మరియు శ్రీనివాసుల కళ్యాణం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి శ్రీ తిరుమల తిరుపతి ఆగమ శాస్త్ర పండితులు బ్రహ్మశ్రీ పరాంకుశం అనంత గోపాలకృష్ణ మాచార్యులు బృందంచే శ్రీనివాస కళ్యాణం నిర్వహిస్తున్నామన్నారు. కనేకల్ బలిజ కులస్తులు అందరూ పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంతకల్లు సంఘం ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు, సభ్యులు వెంకటేశ్వర్లు, సత్య రాయల్, కనేకల్ బలిజ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఆ ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుండి మినహాయింపు ఇవ్వండి.. యుటిఎఫ్



వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** దీర్ఘకాలిక వ్యాధులతో తీవ్రమైన అనారోగ్య సమస్యలు,రుగ్మతలతో బాధపడుతున్న ఉపాధ్యాయులను ఎన్నికల విధుల నుంచి మినహాయించాలని యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి గోవిందరాజులు లింగమయ్య డీఈఓను కలసి వినతి పత్రం అందజేశారు. అలాగే రెండు రోజుల క్రితం ప్రకటించిన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయుల జాబితాలో చాలామంది ఉపాధ్యాయుల పేర్లు లేవు. రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరప్ప మాట్లాడుతూ.. అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఉపాధ్యాయుల వివరాలను సేకరించి మన విద్యా శాఖ నుండి కలెక్టర్ కార్యాలయం కు పంపించి వారికి న్యాయం చేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ సుబ్బరాయుడు వివిధ మండలాల నాయకులు చంద్రమోహన్ వెంకట నాయుడు నాగేంద్ర సంపత్ కుమార్ రామాంజనేయులు శ్రీరాములు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# చలివేంద్రం ప్రారంభించిన సీఐ



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని గురువారం జాబ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని సీఐ నాగార్జున రెడ్డి ప్రారంభించారు. బస్సు సెంటర్ వద్ద ప్రయాణికుల ప్రజలు దాహం తీర్చడం కోసం ఎండ అధికం కావడంతో ఒక మంచి ఆలోచనతో జర్నలిస్టులంతా వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు సీఐ మాట్లాడుతూ ప్రజల దాహార్తి తీర్చడం ఎంతో మంచి పనిని ఇలాంటివి మరిన్ని జాబ్ జర్నలిస్టుల సంఘం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జర్నలిస్ట్ ఉపాధ్యక్షుడు జోగి రెడ్డి, జర్నలిస్టు అధ్యక్షుడు సారెడ్డి రామచంద్రారెడ్డి, గౌరవాధ్యక్షులు షణ్ముఖ రెడ్డి, రఘు, నారాయణస్వామి, చంద్రశేఖర్ రెడ్డి, రామసుబ్బారెడ్డి, సర్మాస్‌వలీ, ధృవ నారాయణ, కోటి రమేష్, బాలకృష్ణ, నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీని దీటుగా ఎదురుకుందాం

మొదటి పేజీ తరువాయి



సూపర్-6, శంఖారావం తదితర కార్యక్రమాల నిర్వహణ గురించి కొన్ని సూచనలు చేశారు. ఎక్కడ ప్రచారం నిర్వహించిన కచ్చితంగా స్థానికంగా ఉన్న ఎన్నికల అధికారి నుంచి అనుమతి తీసుకోవాలని సూచించారు. అలాగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆన్ లైన్ పోర్టల్ వివరాల గురించి కూడా సునీత వివరించారు. ప్రచారంలో ఎన్నికల కమిషన్ సూచించిన నియమాలను మనం కచ్చితంగా పాటించాలన్నారు. అదే సమయంలో అధికార పార్టీ నాయకులు చేసే కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలన్నారు. ముఖ్యంగా అధికారులు ప్రభుత్వ సిబ్బంది ఎవరైనా వైసిపి తరఫున ప్రచారంలో పాల్గొంటే వాటి గురించి ఆధారాలతో ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేసే విధంగా సిద్ధంగా ఉండాలన్నారు. ముఖ్యంగా వాలంటీర్లు ఎన్నికల ప్రచారంలో పాల్గొన కూడదని.. ఎన్నికల కమిషన్ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చిందన్నారు. ఎక్కడైనా వాలంటీర్లు ప్రచార కార్యక్రమంలో పాల్గొంటే వెంటనే ఫిర్యాదు చేయాలన్నారు. ఇకనుంచి ప్రతి నిమిషం మనకు చాలా ముఖ్యమైనదని.. ఎవరూ నిర్లక్ష్యంగా ఉండవద్దని సునీత సూచించారు.

### కళ్యాణదుర్గం పట్టణంలో జరిగిన రోడ్డు ప్రమాద ఘటనపై

# పోలీసుల తక్షణ చర్యలు

## కేసు నమోదు... ఒకరి అరెస్టు... వాహనం సీజ్

## కళ్యాణదుర్గం సి.ఐ కె.హరినాథ్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలో ఈరోజు జరిగిన రోడ్డు ప్రమాదం ఘటనపై పోలీసుల తక్షణ చర్యలు తీసుకున్నారు. వివరాలు... కళ్యాణదుర్గం పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ సమీపంలో ఈరోజు ఉదయం 9 గంటలకు లగేజీ బొలోరో, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి. ఈ రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై వెళ్తున్న గోపాల్ (44) మృతి చెందాడు. ఇతనితో పాటు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఇద్దరు చిన్నారులు గాయపడ్డారు. ప్రస్తుతం ఈ చిన్నారులు కళ్యాణదుర్గం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనపై తక్షణమే కేసు నమోదు చేశామని (క్రైం నంబర్ 70/2024)...బొలోరో వాహనం డ్రైవర్ నరేష్ ను అరెస్టు చేశామని సి.ఐ కె.హరినాథ్ తెలిపారు.

# నివాళులర్పించిన వైసిపి అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి



**కణేకల్, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం గేనిగేర గ్రామం వాస్తవ్యులు వెంకట రెడ్డి స్వర్గస్తులయ్యారు. విషయాన్ని తెలుసుకొన్న రాయదుర్గం నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి గురువారం మృతుడి ఇంటికి చేరుకొని పార్థివ దేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్యపడవద్దని మీకు అండగా ఉంటామని మరో సంకల్పించారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బెండ మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, ఎర్రగుంట, వైసిపి నాయకులు చేన్న కేశవరెడ్డి, రవి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలు తెలుసుకున్న వాడే నాయకుడు..

మొదటి పేజీ తరువాయి

చేస్తూ చంద్రబాబు ప్రవేశపెట్టిన పథకాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో చొవ్వా గోపాల్ రెడ్డి, మాజీ ఎంపీపీ రంగయ్య, పరిమి చరణ్, మండల కన్వీనర్ రుద్రమ నాయుడు, పచ్చా కృష్ణమూర్తి చౌదరి, మాదాల అనిల్ కులశేఖర్ నాయుడు, నీలకంఠ విశ్వం, మధురాజు, గండికోట లక్ష్మణ్, బొట్టు శేఖర్, ఏపీ ఫైబర్ నెట్వర్క్ ఇంచార్జ్ అలవకుండా చందు, తెలుగుదేశం పట్టణ అధ్యక్షుడు పోలా రామాంజనేయులు తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# పార్కును కూడా శిథిలావస్థకు చేర్చారు

## : మాజీ జెడ్పిటిసి రామలింగారెడ్డి



**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో చెరువు దగ్గర టీడీపీ హయాంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మాజీజడ్పీటీసీ కాటప్పగారి రామలింగారెడ్డి రామ లింగారెడ్డి, మాజీ సర్పంచ్, మండల కేంద్ర టీడీపీ నాయకులు ఆధ్వర్యంలో పచ్చని పార్క్ ను నిర్మించారు. వందలమంది ప్రతి రోజు ఉదయం, సాయంత్రం వాకింగ్, వ్యాయామం చేసేవాళ్ళు. వైస్సార్ హయం వచ్చాక ఈ రోజు అస్థవ్యస్థాంగా శిథిలావ్యవస్థకు చేరుకున్న పార్క్ ను చూపిస్తున్నా టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కాటప్పగారి రామలింగారెడ్డి, మండల కన్వీనర్ అశోక్ కుమార్, లక్ష్మి నారాయణ, స్. నారాయణ స్వామి, కేశన్న మరియు తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# వివాహమహోత్సవానికి హాజరైన వైసీపీ నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి కాలనీలో నివాసం ఉంటున్న ఒలిపి రాజు మేస్త్రి కుమార్తె వివాహానికి గురువారం మండల వైసీపీ నాయకులు బాల రమేష్ బాబు, డిప్పుల శంకర్, భాస్కర్ రెడ్డి, సుబ్బారెడ్డి, రామసుబ్బారెడ్డి హాజరై వధువును ఆశీర్వదించారు.

# ఆవులన్న మాజీ సర్పంచ్ కుమారుడు మృతి

## నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో మాజీ సర్పంచ్ ఉప్పర నారాయణ స్వామి కుమారుడు నరసింహులు (38) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి ఆవులన్న గ్రామానికి వెళ్లి నరసింహుల మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. గత కొద్ది నెలల క్రితం నరసింహులు రోడ్డు ప్రమాదం గురై చికిత్స పొందుతున్నాడని ఈ క్రమంలో తీవ్ర అనారోగ్యానికి గురై గురువారం రోజు మృతి చెందాడు. మృతునికి చికిత్స కోసం అతని కుటుంబాన్ని ఆదుకోవడానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వివిధ రూపాల్లో దాదాపు 23.5 లక్షలు ఆర్థిక సాయం అందించడం జరిగిందని తెలిపారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర్ రెడ్డి మండల వైఎస్ఆర్సిపి నాయకులు మృతుని భార్య మమత, పదవ తరగతి చదువుతున్న దీక్షిత కుమారుడు ప్రవీణ్ కుమార్ ను పరామర్శించి మీ కుటుంబానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని తెలిపారు. నివాళులర్పించిన నాయకులు ఎంపీపీ పెద్దన్న, కన్వీనర్ మచ్చన్న, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సింగల్ విండో అధ్యక్షుడు శివలింగప్ప, రమేష్ రెడ్డి, కర్ణాకర్, పాతన్న, పురుషోత్తం రాజు, పూలు ప్రసాద్ తదితరు నాయకులు ఉన్నారు.

# పెద్దవడుగూరు మండలంలో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** పెద్దవడుగూరు మండలం మొలకతాల్ల గ్రామంలో ఎమ్మె ల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురు వారం పర్యటించారు. పర్యట నలో భాగంగా వైయస్సార్సీపి నాయకుడు పుల్లారెడ్డి అనారోగ్య కారణంగా గతంలో మృతి చెందాడు. ఈ సందర్భంగా పుల్లారెడ్డి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పరామర్శించారు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు.

# శేష వాహనంపై లక్ష్మి చెన్నకేశవుడు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం స్వామివారు అభిషేకం అర్చనలు హోమ కార్యక్రమాలు వేద పండితులు నిర్వహించారు. అనంతరం రాత్రి ప్రత్యేక పూజలు నిర్వహించి శేష వాహనాలపై శ్రీ లక్ష్మి చెన్నకేశవస్వామి వారి విగ్రహాలను రథం ఉంచి పురవీధుల గుండా ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## నేడు రామ సాగరం గ్రామంలో ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం

### పాల్గొననున్న మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్** : మండల పరిధిలోని రామసాగరం గ్రామంలో శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటలకు ఇంటింటికి విశ్వన్న కార్యక్రమం నిర్వహించ బడునని మండల కన్వీనర్ మచ్చన్న, ఎంపీపీ పెద్దన్న, జడ్పిటిసి మమత త్రిలోక్ రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, రాష్ట్ర వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ నాగిరెడ్డి, వైస్ ఎంపీపీలు పుష్పావతి రేఖమ్మ తెలిపారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఈ కార్యక్రమాలకు ముఖ్య అతిథి గా మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి పాల్గొని నిర్వహిస్తారని కావున ఎంపీటీసీలు, సర్పంచులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు అభిమానులు అందరూ హాజరై కార్యక్రమం విజయవంతం చేయాలని నాయకులు తెలిపారు.

## బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడపత్రి మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి గ్రామం నందు తెలుగుదేశం పార్టీ అభ్యర్థి జెసి అస్మిత్ రెడ్డి గురువారం పర్యటించారు. బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జనసేన నాయకులతో కలిసి పర్యటిస్తూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి తెలుగుదేశం పార్టీ ని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతలో హలీం ఘుమ ఘుమలు






**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్** : అనంతపురం నగరం ప్రస్తుతం హలీం ఘుమ ఘుమలతో అలరిస్తోంది. రంజాన్ మాసం ప్రత్యేకతగా నిలిచే ఈ హలీం హైదరాబాద్కు చెందిన వంట మాస్టర్ లతో ప్రత్యేక వంటగా నగర కేంద్రంలో నోరూరిస్తుంటారు. రంజాన్ మాసం ప్రత్యేకత కోసం నగరంలోని వివిధ ప్రాంతాలలో హలీం కేంద్రాలను ఏర్పాటు చేశారు. నగరంలోని సప్తగిరి సర్కిల్ లో ఉన్న మెహఫిల్ హలీం కేంద్రం అత్యంత ప్రత్యేకంగా నిలిచింది. రంజాన్ మాసంలోనే ప్రత్యేక వంటకంగా ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చి కొత్త రుచిని చూపిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా కొత్త వెరైటీలతో నోరూరిస్తున్నాయి. మెహఫిల్ హలీం కేంద్రంలో అత్యంత నాణ్యతతో కూడిన హలీం ను అందుబాటులోకి తీసుకువచ్చారు. దీనికి మహమ్మద్ తాజ్ నేతృత్వంలో ప్రజలకు నోరూరించే రుచిని చూపిస్తున్నారు. అత్యంత ప్రత్యేకంగా ఉన్న వంటకం హలీం. ఈ మాసం మొత్తం ఈ వంటకం ప్రత్యేకంగా నిలుస్తుంది. నగరం తో పాటు చుట్టుపక్కల ఉన్న అనేక మంది దీనిని రుచి చూడకుండా ఉండలేరు. చిన్న పెద్ద కుల మతాలకు తేడా బేధం లేకుండా ప్రతి ఒక్కరు దీనిని రుచి చూస్తుంటారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా అనంత కు వచ్చిన ఈ వంటకాన్ని ప్రతి ఒక్కరు రుచిచూడాల్సిందే.

## గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి మండల పరిధిలోని వీరాపురం, వంగ నూరు, కొండేపల్లి గ్రామాలలో ఎమ్మెల్యే కేదిరెడ్డి పెద్దారెడ్డి గురువారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన గ్రామం లో ఉన్న వైఎస్ఆర్ సీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్ఆర్సిపి పార్టీని గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తలు సైనికులుగా పనిచేయండి

### - వైసీపీ అభ్యర్థి మెట్టు గోవిందరెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్** : కణేకల్ పట్టణంలోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యకర్తల ఆత్మీయ సమావేశాన్ని రాయదుర్గం నియోజకవర్గం వై.యస్.ఆర్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ప్రతి కార్యకర్త సైనికులుగా పనిచేయాలని కార్యకర్తలకు రాయదుర్గం వైసీపీ అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాయదుర్గం నియోజకవర్గం అబ్జర్వర్ ఎం ఆర్ సి రెడ్డి, పామిడి వీర రెడ్డి, గౌని ఉపేంద్ర రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఆర్సి రెడ్డి మాట్లాడుతూ 2024 లో జరిగిగే సార్వత్రిక ఎన్నికల్లో అందరూ కలిసికట్టుగా పనిచేసి రాయదుర్గం నియోజకవర్గం నుండి భారీ మెజార్టీతో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద్ రెడ్డి ని గెలిపించాలని మండల నాయకులకు దిశ నిర్దేశం చేసారు. అలాగే మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతు కుల మత పార్టీ ప్రాంత భేదాలు చూడకుండా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఇంటికి సంక్షేమ పథకాన్ని అందించిన ఘనత దేశంలో ఒక్క జగన్మోహన్ రెడ్డి కే దక్కుతుందని తెలిపారు. బ్రతుకు కార్యకర్త సైనికులుగా పని చేసి వైఎస్ఆర్సిపి పార్టీ గెలుపుకు కృషి చేయాలి అన్నారు. అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు ఏ కష్టం వచ్చినా అండగా నిలబడతానని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల కన్వీనర్ ఆలూరు చిక్కన్న, టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, మాజీ ఎంపీపీ ఆలేరు రాజగోపాల్ రెడ్డి, జడ్పిటిసి పద్మావతి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ ఉషారాణి, మాజీ జెడ్పిటిసి నాగిరెడ్డి, భాస్కర్ రెడ్డి, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి ఇబ్బందులను పరిష్కరించడంలో నిర్లక్ష్యం తగదు



**ఉరవకొండ, మేజర్ న్యూస్** : నియోజకవర్గ పరిధిలోని విడపనకల్లు మండలం చీకులగురికి గ్రామంలో గత నెల రోజులుగా తాగునీరు అందుబాటులో లేక గ్రామస్తులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నరని, జగనన్న కాలనీలో ఉన్న ప్రభుత్వ బోరు నుంచి తాగునీటి సరఫరాకు తక్షణ చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి పద్మావతి డిమాండ్ చేశారు. గురువారం సర్పంచ్ కొత్తపల్లి పద్మావతి ఉరవకొండ ఆర్డబ్ల్యూఎస్ డివిజన్ కార్యాలయంలోని డి డి ఈ ఈ అంజుమన్ సప్రీన్ ను కలిసి మాట్లాడారు. గ్రామంలోని ఎస్సీ, బిసి, కాలనీలతోపాటు ఒకటో సచివాలయం పరిధిలోని గ్రామస్తులు తాగునీరు అందుబాటులో లేక అవస్థలు పడుతున్నారని గుర్తు చేశారు. గ్రామంలోని జగనన్న కాలనీ వద్ద ఏర్పాటుచేసిన ప్రభుత్వ బోరు నుంచి తాగునీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని ఎన్నోసార్లు ఆర్డబ్ల్యూఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదని వాపోయారు. గ్రామంలో తాగునీటి రాజకీయాలకు తెరతీసారని సర్పంచ్ విమర్శించారు. స్థానిక కజ్జే మరి స్వామి బోరుకు మోటారు బిగించి నీటి సరఫరాకు అడ్డుపడుతున్నారని తెలిపారు. బోరు ఏర్పాటుకు సంబంధించి బిల్లు పెండింగ్ లో ఉందని, బిల్లు మంజూరు అయితే తప్ప మోటారు తొలగించే ప్రసక్తేలేదని చెప్పడం సరికాదన్నారు. పంచాయతీ తీర్మానం లేకుండా నిర్మాణ పనులకు ఎలాంటి ఉత్తర్వులు లేకుండా బోరు ఏర్పాటు చేస్తే బిల్లులు ఎలా మంజూరు అవుతాయని అధికారులను ప్రశ్నించారు. ప్రభుత్వ బోరు పై అధికార పార్టీ నాయకులు పెత్తనం చలా ఇస్తే ఎలాగని, మోటార్లు తొలగించి గ్రామస్తులకు తాగునీరు అందించడం అధికారుల బాధ్యత కాదా అని నిలదీశారు. తక్షణమే మోటారు తొలగించి గ్రామంలోని బిసి, ఎస్సీ, ఒకటో సచివాలయం పరిధిలోని గ్రామస్తులకు జగనన్న కాలనీలో ఉన్న మోటారు ద్వారా తాగునీటి సరఫరాకు సత్వర చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్ కొత్తపల్లి పద్మావతి ఆర్డబ్ల్యూఎస్ డి ఈ ఈ అంజుమన్ సప్రీన్, జేఈఈ ధనుంజయ ను కోరారు. సంబంధిత వినతిపత్రాన్ని అధికారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొత్త పల్లి విజేత తదితరులు పాల్గొన్నారు.





## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..!

### టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ

**గార్లదిన్నె మజర్ న్యూస్** : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తనకు ఓట్లు వేసి గెలిపించి ఆశీర్వదిస్తే, అభివృద్ధి చేసి చూపిస్తా అని శింగనమల నియోజవర్గం తెలుగుదేశం, జనసేన, బిజెపి ఉమ్మడి పార్టీల అభ్యర్థి బండారు శ్రావణి శ్రీ అన్నారు. గురువారంం మండల పరిధిలోని కృష్ణాపురం, ఇల్లూరు గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగ్గా ద్విసభ్య కమిటీ సభ్యుడు ముంటి మడుగు కేశవరెడ్డి హాజరయ్యార్ను. ఇంటింటికి వెళ్లి కరపత్రాలు ద్వారా ఉమ్మడి మేనిఫెస్టోను, సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రాబోయే ఎన్నికల్లో ఉమ్మడి అభ్యర్థి అయిన తనకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. అనంతరం బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధికి కోసం ప్రజలు టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేందుకు ముందుకు రావాలని అందుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి తనను గెలిపించాలని కోరారు. రైతుకు సంవత్సరానికి రూ. 20వేలు, కౌలు రైతులకు కూడా అందిస్తారని చెప్పారు. రైతులకు ఉచిత కరెంటుకొనసాగిస్తారని, ప్రతి ఒక్కరికి తాగునీటి కుళాయి అందిస్తారని, పూర్ టు రిచ్ కార్యక్రమాన్ని కూడా కొనసాగిస్తున్నట్లు తెలిపారు. పేద విద్యార్థులు భవిష్యత్తులో పై చదువులకు విదేశాలకు వెళ్లే దానికి కూడా కృషి చేస్తారని ఆమె తెలిపారు. వైసీపీ పాలనలో అవినీతి, అక్రమాలు పెరిగిపోయాయని అన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే విషన్ కలిగిన నేత రాష్ట్రానికి ఎంతో అవసరమని అలాంటి నాయకుడిని ఎన్నుకోవాల్సిన అవసరం ప్రజలపై ఎంతైనా ఉందన్నారు. వైసీపీ పాలనలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయని అన్నారు. అన్ని మాలపై దాడులు చేస్తూభయభ్రాంతులకు గురి చేస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో అన్ని వ్యవస్థలు పాలన పరంగా నిర్వీర్యం అయ్యాయని కేవలం అధికార పార్టీ నేతలు వైసీపీ ప్రభుత్వంలో సొంత లబ్ది కోసం ప్రకృతి వనరులను, ప్రజాధనాన్ని లూటీ చేస్తున్నారని, అయినప్పటికీ బాధ్యతగల అధికార యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లువ్యవహరిస్తూప్రజా స్వామ్య విలువలకు, ప్రజా పాలనకు తూట్లు పొడుస్తున్నారని అన్నారు. వైసీపీ పాలనలో ఆవినీతి అక్రమాలను ప్రొత్సహించిన ఏ ఒక్క అధికారిని వదిలే ప్రసక్తి ఉండదని, చట్టవరంగా ప్రనజాస్వామ పద్దతిలో అలాంటి అక్రమార్కులపై శాఖవరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఇందులో ఎవరిని ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాసంక్షేమం కోసమే జనసేన, బీజేపీ, టీడీపీ పార్టీల సంకీర్ణ కూటమి ఏర్పడి రానున్న రోజుల్లో రాష్ట్ర ప్రజలకు ప్రజా పాలనను కొనసాగించాలన్న ధ్యేయంతో ముందుకు రావడం జరుగుతోందన్నారు. కావున ప్రజలు విజ్ఞతతో ఆలోచించాలన్నారు. సంక్షేమ పాలనకోసం చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసుకునేందుకు టీడీపీ, జనసేన, బీజేపీ కూటమిని గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో అనంతపురం బీసీ సెల్ పార్లమెంట్ అధ్యక్షుడు కృష్ణయ్య, మాజీ గాండ్ల కార్పొరేషన్ చైర్మన్ గాండ్ల విశాలాక్షి, గేట్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ పాండు, చల్లా నాగరాజ గుత్తా హరి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వయోవృద్ధులకు పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక వసతులు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: వయోవృద్ధులకు ఎన్నికల సంబంధించి (ఎస్ వి ఈ ఈపి) సిస్టమాటిక్ ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ అవగాహన కార్యక్రమాన్ని గురువారం నగరంలోని ఎన్జీవో హెూమ్ లో దివ్యాంగుల సంక్షేమ శాఖ ఏడి అబ్దుల్ రసూల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో పోలింగ్ కేంద్రాల్లో వృద్ధులకు ఓటు వేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ప్రతి వృద్ధ ఓటరు తప్పనిసరిగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, వయోవృద్ధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## అభివృద్ధి జరగాలంటే టిడిపికి పట్టం కట్టండి

### – టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్

**మడకశిర మేజర్ న్యూస్ :** రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. గురువారం గౌడన హళ్ళి, పంచాయతీలోని జమ్మాన పల్లి, తురక వాండ్ల పల్లి, గౌడన హళ్ళి గ్రామాల్లో ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓటర్లను టిడిపికి ఓటు వేయాలని సూపర్ సిక్స్ పథకాల ద్వారా మిమ్మల్ని రాబోయే టిడిపి ప్రభుత్వం అదుకొంటుందని భరోసా హామీ ఇచ్చారు. పార్టీ పరిశీలకురాలు పర్వీన్ తాజ్ మాట్లాడుతూ క్రమ శిక్షణ కలిగినటువంటి తెలుగుదేశం పార్టీలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి మడకశిర కోటపై తెలుగుదేశం జెండా ఎగరవేయాలని ఆమె అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న, క్రిష్టప్ప, రాష్ట్ర కుంచిటిగ వక్కలిగ సాధికారిక కన్వీనర్ పాండు రంగప్ప, జీబి సుధాకర్, భోజే గౌడు తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో వైసీపీలో చేరిన వెంకట్రామి రెడ్డి

**కదిరి, మేజర్ న్యూస్ :** బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ వెంక టరామిరెడ్డి రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి సమక్షంలో గురువారం వైఎస్సా ర్సీపీలో చేరారు. పార్టీ రాష్ట్ర ప్రధాన కార్య దర్శి వజ్రభాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంత్రి పెద్ధి రెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. వెంకట రామి రెడ్డి 1999లో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ లో చేరి.. 200 3 నుంచి బీజేపీలో కొనసాగుతున్నారు. గతంలో తనకల్లు బీజేపీ మండల అధ్యక్షుడిగా, జిల్లా ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు నిర్వహించారు. ప్రస్తుతం బీజేపీ జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ గా కొనసాగుతున్నారు. ప్రస్తుతం పార్టీ లో నెలకొన్న పరిస్థితులు, జరుగుతున్న పరిణా మాలు చూసి ఆవేద నతో పార్టీ పదవికి, ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షి తుడై వైఎస్సార్సీపీ లో చేరారు. కదిరి నియో జకవర్గం వైఎస్సార్సీపీ అభ్యర్థి బి. ఎస్. మక్బూల్ అహమ్మద్ విజయం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన తెలిపారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సంయుక్త కలెక్టర్

హిందూపురం మేజర్ న్యూస్: లేపాక్షి మండల పరిధిలోని చోళ సముద్రం, బిసల మానేపల్లి పోలింగ్ కేంద్రాలను గురువారం నియాజకవర్గం రిటర్నింగ్ అధికారి, సంయుక్త కలెక్టర్ అబిషేక్ కుమార్ పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన పోలింగ్ కేంద్రాల్లోని ర్యాంప్ లు, లైటింగ్, త్రాగునీరు, మరుగుదొడ్ల మరమత్తులను పరిశీలించారు. అదేవిధంగా చోళ సముద్రం లోగల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గల పోలింగ్ కేంద్రంను మోడల్ పోలింగ్ కేంద్రంగా గుర్తించడం జరిగినది. ఈ కార్యక్రమంలోఎంపీడీవో వాసుదేవ గుప్తా, తాసిల్దార్ బాల నరసింహులు, ఎంఈఓ లు నాగరాజు, కుల్లాయప్ప, మండల ఇంజనీర్ హనుమే నాయక్, హెడ్మాస్టర్ సుధామణి తదితరులు పాల్గొన్నారు.



## ఎరువుల దుకాణాలలో బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలి : ఏడిఏ

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** పంట సాగు నిమిత్తం రైతులు విలువల దుకాణాలలో కొను గోలు చేసే ఎరువులు, క్రిమిసంహారక మందులు, విత్తనాల కు సంబంధించిన కొను గోలు కు చెందిన బిల్లులు తప్పనిసరిగా తీసుకోవాలని వ్యవ సాయ శాఖ కమిషన్ ఆఫీస్ ఏడిఏ శ్రీనివా సచార్యులు తెలిపారు. గురువారం స్థానిక ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. రానున్న వ్యవసాయ సాగు అవసరాల నిమి త్తం ఎరువులు దుకా ణాలలో నాణ్యమైన, ప్రభుత్వ అనుమతి పొందిన విత్తనాలు ఎరువులు క్రిమి సంహారక మందులను విక్రయించాలన్నారు. ప్రభుత్వ అనుమతి లేని, నాసిరకపు వాటిని విక్రయించిన చర్యలు తీసుకుంటా మన్నారు.

రైతులకు అవసరమైన విత్తనాలు ఎరువులు, తది తరాలను నాణ్యమైన వాటిని విక్రయించా లన్నారు. దుకాణంలో నిర్వహించే రోజు వారి క్రయవిక్రయాల వివరాలు, స్టాక్ వివరాలు నోటీసు బోరులో ఉంచాలన్నారు. ప్రభుత్వ నిర్దేశిత ధరలకు మాత్రమే వాటిని విక్రయించాలన్నారు. ఎరువుల దుకాణా లలో రైతులు కొను గోలు చేసే విత్తనాలు ఎరువులు, క్రిమిసం హారక మందులు తదితరాలకు సంబం ధించిన బిల్లులను తప్పనిసరిగా తీసుకో వాలన్నారు. పంటకి ఏదైనా నష్టం సంభ వించిన విల్లు పొంద డం వలన ఉపశమనం పొందే అవకాశం ఉం టుందన్నారు. బిల్లులు పొందడం వలన నాణ్యతలేని, ప్రభుత్వ అనుమతి లేని విత్తనాల తదితరాల భారీన పడకుండా నిరోధించడం జరుగుతుం దన్నారు. నాణ్యతలేని నాసిరకం విత్తనాలు, అనుమతిలేని విక్రయించిన చర్యలు తీసుకుంటామన్నారు. దుకాణంలోని సరుకుల ను వాటి నాణ్యతను, రికార్డు లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆర్బికేఎస్ ఏవో శివరామకృష్ణ, కదిరి ఏడిఏ సత్యనారాయణ, ముదిగుబ్బ వ్యవ సాయ శాఖ అధికారి లక్ష్మీనరసింహ, ఏఈఓ షరీఫ్, ఏ హెచ్ ఏ శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.



## రాక్షస పాలనను అంతమొందించండి

- ప్రజా పాలనకు మద్దతుగా నిలవండి
- కందికుంట యశోద దేవి అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- ప్రచార కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్

**తలుపుల, మేజర్ న్యూస్ :** వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది అని ఈ పాలనను వచ్చే ఎన్నికల్లో అంత మోదించి ప్రజా పరిపాలన తీసుకొ ద్దామని.. అందుకు తెలుగుదేశం పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కందికుంట వెంకటప్రసాద్ కోరారు. గురువారం మండల పరిధిలోని సబ్బన గుంతపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కందికుంట వెంకట ప్రసాద్ కొనసాగిం చారు. కదిరి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న కందికుంట యశోదా దేవిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులకు కోరారు. నియోజకవర్గంలో గత నాలుగున్నర సంవత్సరాలకు పైగా మీకోసం మీ సమస్యలపై పోరాటం చేశామని, వైసీపీ పాలన పోవాలంటే మనమంతా ఏకమై తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాల్సిన ఆవశ్యకత ఉంద న్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమం త్రి అయితే మళ్లీ అప్పుల పాలైన రాష్ట్రాన్ని గాడిలో పెడతారని తెలిపారు. నియోజక వర్గము అభి వృద్ధి చెందాలంటే కందికుంట యశోద దేవిని ఎమ్మెల్యేగా గెలిపించాలని పిలుపు నిచ్చారు.

రాష్ట్రంలోని రైతులు, మహిళలు, నిరుద్యోగులు, విద్యా ర్థులను, దృష్టిలో ఉంచుకొని సూపర్ సిక్స్ హామీల ను చంద్రబాబు ప్రకటించడం జరిగిందని వాటి ద్వారా ప్రతి కుటుంబం అభివృద్ధి చెందుతుందని ఓటర్లకు వివరించారు. ఇంటింటికి వెళ్లిన కందికుంట వెంకట ప్రసాద్ కు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తెలుగుదేశం పార్టీని గెలిపించుకుం టామని ఓటర్లు కందికుంటకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్య కర్తలు సంఖ్యలో పాల్గొన్నారు.



## నిరుద్యోగులకు ప్రేరణ లహరి

### – రెండు నెలల వ్యవధిలో రెండు ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన లహరికి సన్మానం

**ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :** ప్రస్తుత పోటీ ప్రపం చంలో ప్రభుత్వ ఉద్యో గాలు లభించడమే కష్టంగా మారిన పరిస్థి తులలో రెండు నెలల వ్యవధిలో రెండు ఉన్న త ప్రభుత్వ ఉద్యో గాలకు ఎంపికైన లహ రి నిరుద్యోగులకు స్ఫూర్తిగా మారిందని పలువురు పేర్కొన్నారు. అసిస్టెంట్ మో టార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైన లహరిని గురువారం పలువురు సన్మానిం చారు. ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించిన ఫలితా లలో ముదిగుబ్బకు చెందిన లహరి అసి స్టెంట్ మోటార్ వెహి కల్ ఇన్స్పెక్టర్ గా ఎంపికైనట్లు ప్రకటించడం జరిగింది. కాగా రెండు నెలల క్రితం పోలీసు రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వ హించిన పోటీ పరీక్ష లలో ఆమె ఎస్సైగా ఎంపికయ్యారు. నెల రోజులుగా ఆమె ఎస్సై ట్రైనింగ్ పొందుతుండగా అదే సమయంలో ఏపీపీఎస్సీ ప్రకటించిన ఫలితాలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ గా ఎంపిక కావడం అభినందనీ యమన్నారు. ముదిగుబ్బకు చెందిన గురు ప్రసాద్ చిన్న దుకాణం ద్వారా జీవనం సాగి స్తూ... కదిరి ఆర్టీవో కార్యాలయానికి డ్రైవింగ్ లైసెన్సులు, లైసెన్సుల రెన్యువల్ కోసం, ఎల్ ఎల్ ఆర్ ల కోసం కార్యాలయానికి వచ్చే అర్జీదారులకు సహాయపడుతూ జీవనం సాగిస్తున్నాడని, అదే శాఖకు అతని కుమార్తె లహరి అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్గా రావడం మరపురాని సన్నివేశమని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనంతరం లహరి ఆమె కుటుం బాన్ని పలువురు ఘనంగా సన్మానిం చారు. తండ్రి కలలను నెరవేర్చిన లహరి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఆకాంక్షించారు.



## సరైన పత్రాలు లేకుండా తరలిస్తున్న 100బ్యాట్లు, వాహనం సీజ్

**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండల పరిధిలో కోడికొండ చెక్పోస్ట్ నందు ఫ్లయింగ్ స్పాట్ టీం (ఎఫ్ఎస్టి) వాహనములు తనిఖీ చేయుచుండగా, ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఆకాష్ సింగ్ (వయసు 22 )అను అతను తన హుందాయి శాంట్రో కార్లో 100 బ్యాట్లు నాగపూర్ నందు జరుగు క్రికెట్ టోర్నమెంట్ కు తీసుకెళ్తుండగా సరైన పత్రాలు లేనందున బ్యాట్లు , వాహనము సీజ్ చేసి, తదుపరి చర్య నిమిత్తం రిటర్నింగ్ ఆఫీసర్ హిందూపూర్ వారికి పంపించడం జరిగింది. వారి ఉత్తర్వులు మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

# అందరికి సమన్యాయం చేయడమే లక్ష్యం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** రాష్ట్రంలోని అన్ని వర్గాల వారికి సమన్యాయం చేయడమే వైయస్సార్సీపి ప్రభుత్వం యొక్క ముఖ్య లక్ష్యం అని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వగృహంలో పదవ వార్డుకు చెందిన 30 కుటుంబాలు టిడిపి నుంచి వైఎస్ఆర్సిపిలోకి చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అందరికీ పార్టీ కండువా కప్పి ఘనంగా స్వాగతించారు. ఈ కార్యక్రమం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, పదవ వార్డ్ కౌన్సిలర్- పెనుజూరు నాగరాజు, పదో వార్డ్ ఇంచార్జ్ కృష్ణాపురం జమీర్, కృష్ణాపురం సహిన్స లా ఆధ్వర్యంలో జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ ఏ ప్రభుత్వము చేయని సంక్షేమ పథకాలను నాడు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్ర ప్రజలకు అందించడం జరిగిందని, ఇందులో భాగంగా నా నియోజకవర్గంలోని 4 మండ లాలకు నవరత్నాల పథకాల పేరుతో అన్ని వర్గాల వారికి, కులాలకు అతీతంగా అర్హులైన వారందరికీ కూడా అందించడం జరిగిందని తెలిపారు. పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్తలు, పార్టీలో చేరిన వారందరూ కూడా కృషి చేయాలని, సైనికుల్లా పనిచేసినప్పుడే పార్టీ అభివృద్ధితోపాటు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో మరోసారి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకునే అవకాశం ఉందని తెలిపారు. వైయస్సార్ పార్టీ సంక్షేమ పథకాలు మాకు ఎంతగానో నచ్చడం వల్లనే పార్టీలో చేరడం జరిగిందని పదవ వార్డ్ కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 10వ వార్డు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజలు ప్రశాంతమైన జీవితం కొనసాగించాలి

**- వన్ టౌన్ సీఐ సుబ్రహ్మణ్యం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రజలందరూ ప్రశాంతమైన జీవితమును కొనసాగించాలని, చట్ట విరుద్ధమైన పనులకు స్వస్తి పలికినప్పుడే సుఖవంతమైన జీవితం లభిస్తుందని వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని కేశవనగర్లో ఫుట్ పెట్రోలింగ్ను నిర్వహించారు. అనంతరం ఇంటింటా తిరుగుతూ తనిఖీలు కూడా నిర్వహించారు. అనంతరం కొత్త వ్యక్తులు, పాత వ్యక్తులు ఎవరైనా ఉన్నారా అన్న కోణంలో కూడా వారు పరిశీలించారు. అదేవిధంగా సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా అక్కడ ఉన్న పోలింగ్ బూత్ కేంద్రాలను కూడా వారు పరిశీలించారు. అక్కడ వసతి ఎలా ఉంది, ఓటర్లకు అనుకూలంగా ఉందా, లేదా అన్న విషయాలను క్షుణ్ణంగా పరిశీలించారు. కేశవ నగర్ లో కొత్త వ్యక్తులు గాని, కొత్త వాహనాల గాని, అనుమానాస్పదంగా ప్రజలకు అగుపడితే వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని అక్కడి ప్రజలకు తెలియజేశారు. అదేవిధంగా ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకునే అవకాశం ఉందని, పోలీస్ శాఖ ద్వారా అన్ని ఏర్పాటు పూర్తి చేయడం జరిగిందని, ప్రజలు స్వేచ్ఛగా వచ్చి తమకు అనుకూలమైన బూత్ కేంద్రాలలో ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు తెలిపారు. వార్డు సమస్యల్లో ఉన్న యెడల శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు గడ్డివాములు దగ్ధం

**-రెండు లక్షల రూపాయిల వరకు నష్టం**



**గోరంట్ల, మేజర్ న్యూస్ :** గుర్తుతెలియని వ్యక్తులు మూడు గడ్డివాములకు మొక్కజొన్న పంట సమీపంలో నిప్పు పెట్టడంతో అగ్నికి దగ్ధం అయినా సంఘటన మండల పరిధిలోని శిరగంవాండ్లపల్లి వద్ద చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల మేరకు గోరంట్ల పంచాయతీ పరిధిలోని సిరగం వాండ్లపల్లి గ్రామ నివాసులైన నరసన్న గారి వెంకట శివ, బోయ గంగ రత్న గ్రామ సమీపంలో వేసుకున్న మొక్కజొన్న గడ్డి అలాగే వరిగడ్డి మూడువాములు గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగా గురువారం తెల్లవారుజామున గడ్డివాములకు నిప్పు పెట్టడంతో దాదాపు పది బండ్లు గడ్డి అంతా అగ్నికి ఆహుతై దగ్ధమైనట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గడ్డివామికి నిప్పు పెట్టిన విషయాన్ని పుట్టపర్తి ఫైర్ స్టేషన్ కు స్థానికులు సమాచారమిచ్చారు. వెంటనే అగ్నిమాపక యంత్రంతో ఫైర్ సిబ్బంది హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. ప్రతి సంవత్సరము ఈ గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు గడ్డి వాములకు నిప్పు పెట్టడం ప్రతి సంవత్సరం జరుగుతూనే ఉంది. ఇలాంటి చర్యలు పాల్పడే వారిని, ఇలాంటి అఘాయిత్యాలకు పాల్పడకుండా చట్టపరమైన చర్యలు తీసుకొని కఠినంగా శిక్షించాలని బాధితులు తెలిపారు.

# గర్భవతులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** గర్భవతులు అందరూ కూడా తప్పనిసరిగా తగిన జాగ్రత్తలు తీసు కుంటూ ఎప్పటికప్పుడు వైద్యుల చేతుల మీదుగా తగిన చెకప్పులు, వైద్య చికిత్సలు చేసుకోవాలని సిడిపిఓ- లక్ష్మీ తెలిపారు. ఈ సందర్భంగా దుర్గా నగర్ సెక్టార్ పరిధిలోని శివాలయము నందు సూపర్వైజర్ అరుణమ్మ, కొత్తపేట యూ పి హెచ్ సి డాక్టర్ ప్రియాంక, యు పి హెచ్ సి హెల్త్ సూపర్వైజర్ మారుతి కుమార్ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంక సిడిపిఓ లక్ష్మిలు మాట్లాడుతూ గర్భవతులు బాలింతలు, పిల్లల తల్లులు ఆరోగ్య విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకుంటూ వెయ్యి రోజుల సంరక్షణ గూర్చి వారు వివరించారు. అదేవిధంగా పోషక ఆహారం గూర్చి వారికి తెలియజేశారు. గర్భిణీలు గర్భ సమయములో తీసుకోవలసిన జాగ్రత్తలు బాలింతలకు కావాల్సిన ఆహారం బిడ్డకు రెండు సంవత్సరాల వయసు వచ్చేవరకు తల్లి బిడ్డ తీసుకోవలసిన ఆహారం గురించి పాటించాల్సిన పరిస్థితి గురించి అలవాట్లు గురించి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు, సూపర్వైజర్ మారుతి కుమార్ పాల్గొన్నారు.

# ప్రత్యేక పూజలు అందుకున్న ఆలయాలు



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎస్బిఐ కాలనీలో గల శ్రీ రాఘవేంద్ర స్వామి దేవాలయంలో గురువారం సందర్భంగా అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వివిధ పూలలతో చేసిన అలంకరణ భక్తాదులను విశేషంగా ఆకట్టుకుంది. గురువారం రాఘవేంద్ర స్వామికి ప్రీతి అయిన రోజు సందర్భంగా విశేష పూజలను కూడా అర్చకులు నిర్వహించారు. ఆలయ కమిటీ, దాతలు భక్తాదుల ఆధ్వర్యంలో పూజలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**షిరిడి సాయిబాబా దేవాలయంలో :** పట్టణములోని పుట్టపర్తి రోడ్ సాయి నగర్ లో వెలసిన శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం సందర్భంగా అర్చకులు బాబాకు ప్రత్యేక పూజలను నిర్వహించారు. వివిధ పూలమాలలతో బాబాకు అలంకరించిన వైనం భక్తాదులను ముక్తుల్ని చేసింది. అదేవిధంగా షిరిడీలో జరిగే సాంప్రదాయ పద్ధతిలో సాయంత్రం నుండి రాత్రి వరకు అర్చకులు పూజలు వివిధ పద్ధతులతో, స్వామివారికి వివిధ కార్యక్రమాలను కూడా నిర్వహించారు. అనంతరం అధ్యక్షులు సూర్య ప్రకాష్ మాట్లాడుతూ అనునిత్యం పూజలు నిర్వహించబడతాయని, ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం ఉంటుందని, గురువారం మాత్రం ప్రత్యేకంగా పూజలతో పాటు అన్నదాన కార్యక్రమం విశేషంగా ఉంటుందని తెలిపారు. మొత్తం మీద భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారికి పూజలు నిర్వహించారు.

# ఉచిత వైద్య శిబిరమును సద్వినియోగం చేసుకోండి

**- శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని తొగటవీధిలోగల శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవి ఆలయ ఆవరణ ముందు ఈనెల 24వ తేదీ ఆదివారం రోజున నిర్వహించబడే 97వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయ అభివృద్ధి సంఘం కోశాధికారి, గౌరవ అధ్యక్షులు దాసరి వెంకటేశులు ( చిట్టి) అధ్యక్ష, కార్యదర్శులు బివి. రమణ, బండి నాగరాజు, సిరివెళ్ల రాధాకృష్ణ, మామిళ్ళ అశ్వత్ నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిబిరము ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు నిర్వహిస్తామని తెలిపారు. వృద్ధులు, పేద ప్రజలు విద్యార్థులు ఏ వయసులో వారైనా సరే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యమును కాపాడుకోవాలని తెలిపారు. ఉచిత వైద్య పరీక్షలతో పాటు ఉచితంగా ఒక నెలకు సరిపడు మందులను కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ శిబిరానికి దాతలుగా కీర్తిశేషులు చింతా లక్ష్మీనరసమ్మ, కీర్తిశేషులు చింతా రామకృష్ణా జ్ఞాపకార్థం వీరి కుమారులు చింతా వెంకట రంగయ్య అండ్ చింతా కృష్ణమూర్తి నిర్వహిస్తారని తెలిపారు. అదేవిధంగా ప్రముఖ వైద్యులైన డాక్టర్ వివేక్ కుల్లాయప్ప- దంత వైద్యులు, డాక్టర్ వెంకటేశ్వర్లు-చిన్న పిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ సాయి స్వరూప్-జనరల్ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్, డాక్టర్ జై దీపు నేత-గ్యాస్ట్రో అండ్ లాప్రోస్క సర్జన్) మంచి వైద్య చికిత్సలతో పాటు ఆరోగ్యం పట్ల తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి కూడా తెలపడం జరుగుతుందని తెలిపారు. కావున పట్టణ, గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఈ చక్కటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# నిరుద్యోగ నిర్మూలన, మహిళలకు భద్రత తెలుగుదేశం పార్టీతోనే సాధ్యం

**-గార్మెంట్ పరిశ్రమలో పనిచేస్తున్న మహిళలతో సమావేశం నిర్వహించిన సవితమ్మ**





**గోరంట్ల, మేజర్ న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం గోరంట్ల మండల కేంద్రంలోని నిషా గార్మెంట్ పరిశ్రమ వద్ద ఉపాధి పొందుతున్న మహిళలతో పెనుకొండ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి సవితమ్మ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సవితమ్మ మాట్లాడుతూ మహిళా సాధికారత, సంక్షేమం తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, మన ప్రాంతం మరింత పారిశ్రామికంగా అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంతోనే సాధ్యమని మహిళలకు మరింత ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో ఇటీవల మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కియా పరిశ్రమ వద్ద రా కదలిరా బహిరంగ సభ వేదిక వద్ద పెనుకొండ నియోజకవర్గానికి గార్మెంట్ పరిశ్రమలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని అదేవిధంగా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సూపర్ సిక్స్ పథకాలు ప్రవేశపెడుతున్నామని అందులో భాగంగా మహిళలకు పెద్దపీట వేశామని 18 నుండి 59 సంవత్సరాలలోపు మహిళలకు ప్రతినెల 1500 రూపాయలు, అదేవిధంగా ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, కుటుంబానికి 3 ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తారని కావున వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని మళ్లీ ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడును చేసుకుంటేనే మన ప్రాంతం పారిశ్రామికంగా మరింత అభివృద్ధి చెందుతుందని తద్వారా నిరుద్యోగ సమస్య ఉండదని సవితమ్మ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

## క్షతగాత్రునికి ఆర్థిక సాయం



నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మేజర్ పంచాయతీ లోని చెరువువాండ్ల పల్లి కొత్తపల్లి గ్రామానికి చెందిన హరి ప్రసాద్ బుధవారం ఒడిసి మండల కేంద్రంలో గ్రానైట్ బండలు దింపుతూ అవి మీద పడటంతో కాళ్లు విరవిగా అనంతపురం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకొన్న వైఎస్ఆర్సిపి నాయకులు టిడి కృష్ణ సుమన్ రెడ్డి చికిత్స పొందుతున్న బాధితుడికి ఆర్థిక సహాయం అందిం చారు. రోజువారీ కూలీ పనుల్లో భాగంగా లారీ నుంచి గ్రానైట్ బండలు దింపుతుం డగా, ఈ ప్రమాదం సంభవించడంతో ఈ విషయాన్ని టిడి కిట్టు కృష్ణ సుమన్ రెడ్డి వైఎస్ఆర్సిపి నాయ కులు తెలియ జేయడంతో వెంటనే స్పందించి బాధి తునికి వైద్య చికిత్సలు కోసం తక్షణమే రూ.15000 ఆర్థిక సాయం అందిం చి ఆ కుటుంబానికి తానున్నానంటూ భరోసా కల్పించి ధైర్యం నింపారు. వైద్య చికిత్సల కోసం మరింత ఆర్థిక సహా యం అందించేందుకు తాను ముందు ఉంటానని ఆరోగ్యం జాగ్రత్తగా చూపించు కోవాలని వారి కుటుంబ సభ్యులకు తెలియజేశారు.

## ఎన్నికల ప్రచారంలో పాల్గొంటే చర్యలు



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురు వారం తహసిల్దార్, ఖాజాబి, ఎంపీడీవో వరలక్ష్మిలు సచివాలయ, గ్రామ పోలీసులతో సమావేశం ఏర్పా టు చేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లా డుతూ ప్రస్తుతం ఎన్నికల నియమావళి ఉన్నందున, ప్రభుత్వ ఉద్యోగులు, వాలం టీర్లు, ప్రభుత్వ ఉద్యో గుల అనుబంధ సంస్థ ల్లో పనిచేసే వారు కూడా ప్రచారంలో పాల్గొంటే పన కఠిన చర్యలు తీసుకుం టామని వారు తెలి యజేశారు. ఈ కార్య క్రమంలో ఈవోఆర్డి రాజశేఖర్, గ్రామ పంచాయతీ కార్యద ర్శులు ఉన్నారు.

## డ్రిప్పు పైపులు, స్ప్రింక్లర్లు చోరీ.. పోలీసులకు ఫిర్యాదు

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని దొన్నికోట పంచాయతీలో న్యాయవాది కోహినూరు మామిడి తోటలో ఏర్పాటుచేసిన డ్రిప్ పైపులు,స్ప్రింక్లర్లు గుర్తు తెలి యని వ్యక్తులు చోరీకి పాల్పడినట్లు తోట కాపుల దారుడు శాదిక్ భాషా గురువారం పోలీస్ స్టేషన్లో ఎస్సై రమేష్ బాబుకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వివరాల మేరకు మామిడి జామ చెట్ల తోటకు కాపలా దారుడిగా ఉండేవా డినని, రంజాన్ ఉపవా స దీక్షలు ఉండడంతో సాయంత్రం వేళ మసీ దు ప్రార్థన చేసుకోవ డానికి రావడం జరిగింది. ఆ సమయంలో ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు అపహరించినట్లు తెలిపారు. గతంలో కూడా ఈ తోటలోనే పైపులు డ్రిప్పు, స్ప్రిం క్లర్లు తదితరు వాటిని దొంగలించినట్లు పేర్కొ న్నారు. పోలీసులు చర్యలు తీసుకుని దొంగతనానికి పాల్ప డిన వారిని గుర్తించి న్యాయం చేయాలని కోరారు.

## తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయండి

### - పార్టీ పరిశీలకులు పర్వీన్ తాజ్

మడకశిర మేజర్ న్యూస్: తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలని మడకశిర నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ పరిశీలకులు పర్వీన్ తాజ్ పిలుపిచ్చారు. పట్టణంలోని టిడిపి కార్యాల యంలో పత్రికా సమావేశంలో గురువారం ఆమె మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తెలుగుదేశం పార్టీ గెలుపే ధ్యేయంగా పనిచేయాలని పేర్కొన్నారు. తెలుగుదేశం, జనసేన, భాజపా, ఉమ్మడి పార్టీల ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రధానంగా అపోహ లు వీడి అందరూ కలిసి కట్టుగా పార్టీ శ్రేయస్సు కోసం పని చేయండి అని హితువు పలికారు.విద్యావంతుడు ,సమర్థుడు, విధేయుడు, ప్రజల మన్ననలు పొందినందుకే చంద్రబాబు నాయుడు సునీల్ కుమార్ ని ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారు అని పేర్కొన్నారు. క్షమ శిక్షణ కలిగినటువంటి పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఆమె తెలిపారు. అధినేత ఆదేశాలను అందరూ తూచా తప్పకుండా పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న టిడిపి అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్, రాష్ట్ర కుంచిటిగా సాధికార కన్వీనర్ పాండురంగప్ప, మాజీ ఎంపీపీ అశ్వర్థామప్ప అరుణ ఆదినారాయణ, క్రిష్టప్ప జీబీ సుధాకర్, బోజేగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కొత్తచెరువులో వైసీపీకి గుడ్ బై చెప్పిన 200 కుటుంబాలు



**పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ తీసుకొచ్చిన సూపర్ సిక్స్ పథకాలతో పేదలకు న్యాయం జరుగుతుందనే నమ్మకం తో సుమారు 200 వైసీపీ కుటుంబాలు టిడిపిలోకి చేరాయి. గురువారం కొత్తచెరువు మండల కేంద్రంలోని బీసీ కాలనీలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పుట్టపర్తి నియోజకవర్గ టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డి జనసేన నియోజకవర్గం ఇంచార్జ్ పత్తి చంద్రశేఖర్ సమక్షంలో దాదాపు 200 కుటుంబాలు వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. వీరికి టిడిపి కండువా వేసి వారు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పల్లె మాట్లాడుతూ, జగన్ రెడ్డి ప్రభుత్వ విధానాలతో జనం బాగా విసిగిపోయారని అందుకే పెద్ద సంఖ్యలో తెలుగుదేశం పార్టీ వైపు ప్రతి ఒక్కరు చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు టిడిపికి బ్రహ్మరథం పడుతున్నారన్నారు. పుట్టపర్తి నియోజకవర్గంలో టీడీపి అభ్యర్థి అత్యధిక మెజార్టీతో పల్లె సింధూర రెడ్డి గెలుపొందడం ఖాయమని ఆయన తెలిపారు. జగన్ రెడ్డి బటన్ నొక్కి పేదల బతుకులు సర్వనాశనం చేశారని మండిపడ్డారు.మన పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే చంద్రబాబునాయుడు నాయకత్వాన్ని బలపరిచి ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు పట్టణ టిడిపి కన్వీనర్ వలిపి శ్రీనివాసులు, మాజీ ఎంపీపీ వాణి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మాణిక్యం బాబా, శివ, స్వర్ణలత, విశ్వనాథ్, కట్లమండి భాష, జనసేన నాయకుడు అబ్దుల్లా, హిందూపురం పార్లమెంట్ టిడిపి మహిళా అధ్యక్షురాలు మాధవి, రాధమ్మ, నాగేంద్ర ప్రసాద్, సబిరా, విజయ్, గుర్రప్ప, శ్రీరాములు టీడీపీ కుటుంబ సభ్యులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు జీవనోపాధి కల్పనే.. ఇఫ్కో సంస్థ లక్ష్యం : డైరెక్టర్ శ్రీనివాస్



తనకల్లు, మేజర్ న్యూస్ : మహిళ జీవనోపాధి కల్పించడంతో పాటు పారిశ్రామికవేత్తలగా తీర్చిదిద్దడమే ఇఫ్కో సంస్థ (ఐ.ఎఫ్.సి.ఓ.) లక్ష్యమని డైరెక్టర్ శ్రీని వాస్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీతో పాటు కోటపల్లి, బొంతలపల్లి, చీకటిమానిపల్లి, గందో డి వారిపల్లి, బాల సముద్రం, కొక్కంటి క్రాస్ గ్రామాల్లో సంస్థ ఆధ్వర్యంలో సబ్సిడీ ద్వారా నిత్యవసర సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేప ట్టారు. జిల్లా అడ్మిన్ మహమ్మద్ రఫీ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రామాల్లో స్వయం అభివృద్ధి సంఘాలను ఏర్పాటుచేసి ఎంపిక చేసి వారికి జీవనో పాదులపై అవగాహన కార్యక్రమాలు చేపట్టి వివిధ రకాల వస్తు ఉత్పత్తి పరిశ్రమల స్థాపన, పాడి పశువుల పెంపకములకు ఆర్థిక సహకారం అందిం చడం జరుగుతుం దన్నారు. గ్రామాలలో ఉమ్మడి వ్యవసాయ పంటలు పండించేం దుకు, ఆర్థిక సహకారం అందించడంతోపాటు పండిన పంటకు గిట్టు బాటు ధర కూడా కల్పించడం జరుగు తుందన్నారు. ఈ కార్య క్రమంలో జిల్లా మేనే జర్ సుంకన్న, డిపి ఆర్ఓ జయన్న, మండ ల ఎగ్జిక్యూటివ్ నరసింహులు, మహిళలు పాల్గొన్నారు.

## కందికుంట సమక్షంలో టిడిపిలోకి చేరిక..

తలుపుల, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సబ్బనగుంతపల్లి గ్రామంలో గురువారం టిడిపి నియోజకవర్గ ఇన్చార్జి కంది కుంట వెంకటప్రసాద్ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట యశోద దేవుని గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. తనకల్లు మండలానికి చెందిన 30 కుటుం బాల వారు వైఎస్ఆ ర్సిపి పార్టీని వీడి కందికుంట సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించడంతోపాటు, ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కందికుంట యశోద దేవి సైకిల్ గుర్తుకు ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించా లని కోరారు. కార్యక్ర మంలో తలుపు ల మండలం శంకర్ తో పాటు, తనకల్లు మండ ల టిడిపి నాయకులు పాల్గొన్నారు.



## మల్బరీ తోటలను పరిశీలించిన సెరికల్చర్ జెడి

మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం సిరికల్చర్ జెడి పద్మమ్మ పర్యటించి మల్బరీ తోటలను, రేషన్ షెడ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా పలువురు రైతులతో మల్బరీ తోటల పెంపకం ద్వారా రైతులకు ఎదురవుతున్న సమస్యలు, గిట్టుబాటు ధర తదితర అంశాలు వారి సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఉన్న నీటి వనరుల ద్వారా మల్బరీ సాగు ఎంతో లాభదాయకమని మల్బరీ సాగు చేసే రైతులకు సహాయ సహకారాలు తమ శాఖ ద్వారా అందజేస్తామని కూడా ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా మడకశిర సిరికల్చర్ ఏడి నాయక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్ హామీ కరపత్రాలతో ప్రచారం



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ హామీ లకు సంబంధించి న కరపత్రాలను టిడిపి, బీసీ సంఘం నాయ కులు అంజినప్ప దిగువపల్లి గ్రామంలో కరపత్రాలతో ఇంటిం టా ప్రచారం చేపట్టారు. చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్ర భవిష్యత్తు అభివృద్ధి చెందుతుం దని, ఆయన ప్రవేశ పెట్టే పథకాల ద్వారా అందరికీ లబ్ధి చేకూ రుతుందన్నారు. 2024 లో జరిగే ఎన్నికల్లో ముఖ్య మంత్రిగా చంద్రబాబు కు గెలిపించాలని ఆయన కోరారు. పుట్ట పర్తి టిడిపి అభ్యర్థి పల్లె సింధూర రెడ్డిని అఖం డ మెజార్టీతో గెలిపిం చాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

## తెదేపా సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రచారం..



చెన్నేకొత్తపల్లి: (మేజర్ న్యూస్) మండలంలోని వెంకటంపల్లి ,ఒంటికొండ గ్రామాల్లో మండల నాయకులు ఇంటి ఇంట తిరుగుతూ, సూపర్ 6, మేనిఫెస్టో కార్యక్రమాలను మరియు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే తెలుగుదేశం ప్రభుత్వం అమలు చేయు పథకాలను ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ ముత్యాల రెడ్డి, అంకె అమరేంద్ర ,మండల నాయకులు, కార్యకర్తలు , తెలుగుమహిళలు, పాల్గొన్నారు.

## ఉచిత విద్య ఆహ్వాన దరఖాస్తు

చెన్నె కొత్తపల్లి : (మేజర్ న్యూస్) మండల వ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్న విద్యార్థులు ఉచిత విద్య కోసం దరఖాస్తు చేసుకోవచ్చని మండల విద్యాధికారులు మున్వర్ భాష, ప్రసన్న కుమార్ నాయుడు తెలిపారు. 2024-25 విద్యా సంవత్సరంలో అన్ని ప్రైవేట్ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. చివరి తేదీ మార్చి 24: 03:2024 వారు తెలిపారు.

# నవరత్నాలతో ప్రతి కుటుంబానికి లబ్ధి

**- త్వరలో ప్రకటించే మేనిఫెస్టోలో మరిన్ని సంక్షేమ హామీలు**

**- కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి బి.ఎస్ మక్బూల్**

**కదిరి టౌన్, మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని పేదల సంక్షేమం కోసం నవరత్నాల పథకాలకు అమలు చేయడం జరిగిందని వీటి ద్వారా ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరినట్లు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎస్ మక్బూల్ అహ్మద్ తెలిపారు. గురువారం కదిరి రూరల్ పరిధి లోని ఎర్రదొడ్డి గ్రామ పంచాయతీ లో ఎంపీపీ అమర్నాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి మక్బుల్ అహ్మద్ పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ ఎర్రదొడ్డి గ్రామపంచాయతీలోని ప్రజలకు ఏ సమస్య ఉన్నా తనను నేరుగా కలవండి మీ సమ స్యలు పరిష్కారానికి నా వంతు కృషి చేస్తా నని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి, పేదలకు సంక్షేమం జగనన్నతోనే సాధ్యమని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మేనిఫెస్టోలో 99% హామీలను నెరవేర్చని ఘనత దేశంలోని ఏ ముఖ్యమంత్రికి దక్కలేదన్నారు. రాష్ట్ర ప్రజల కోసం మరో నాలుగు రోజుల్లో నవ రత్నాల కంటే మెరుగైన మేనిఫెస్టోని జగనన్న విడుదల చేయను న్నారు. గతంలో 600 హామీలు చెప్పి మోసం చేసిన టిడిపి నాయ కులు ఇప్పుడు సూపర్ సిక్స్, సూపర్ ఎయిట్ అంటూ మరోసారి కల్ల బొల్లి మాటలు చెబు తున్నారు. మే 13న ఉదయం 8 గంటల లోపే పోలింగ్ కేంద్రానికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థిస్తున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర భాస్కర్ రెడ్డి, లింగాల లోకేశ్వర రెడ్డి, జెసిఎస్ కన్వీనర్ లింగాల మధుసూదన్ రెడ్డి, ఎంపీటీసీలు, సర్పం చులు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# గొడవలు, అల్లర్లులేని ఎన్నికలే లక్ష్యం

**- ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలి**

**- జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాలతో రాయదుర్గం పట్టణంలో కవాతు**

**- స్థానిక పోలీసుల ఆధ్వర్యంలో కేంద్రసాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్**

**- కళ్యాణదుర్గం డీఎస్పీ శ్రీనివాసులు**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** గొడవలు, అల్లర్లులేని హింసారహిత ఎన్నికలే తమ లక్ష్యమని ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని కళ్యాణ దుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ఆదేశాల మేరకు గురువారం రాయదుర్గం పట్టణంలో కేంద్రసాయుధ బలగాలతో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కళ్యాణదుర్గం డీఎస్పీ బి.శ్రీనివాసుల పర్యవేక్షణలో కొనసాగిన ఈ కవాతు ద్వారా ప్రజల్లో భరోసా కల్గింది. ప్రజలు స్వేచ్ఛగా, నిర్భయంగా ఓటు వేసేలా పోలీసులు పరిస్థితులు కల్పించడమే ఈ కవాతు ఉద్దేశ్యమని డీఎస్పీ పేర్కొన్నారు. శాంతినగర్, బొడ్రాయి ఏరియా, బళ్లారి బస్టాండ్ ఏరియా, వినాయక సర్కిల్ తేరు బజారు సర్కిల్, రాణి సత్రం లక్ష్మీ బజార్, రాజీవ్ గాంధీ కాలనీ, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ సర్కిల్, మున్సిపల్ ఆఫీస్ మీద పోలీస్ స్టేషన్ వరకు చేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం సిఐ శ్రీనివాస్, రాయదుర్గం రూరల్ సీఐ ప్రసాద్, గుమ్మగట్ట ఎస్సై వెంకటేశ్వర్లు, కనేకల్లు ఎస్సై శ్రీనివాస్, డి.హీరేహాళ్ ఎస్ఐ గురుప్రసాద్ రెడ్డి, బొమ్మనహాళ్ ఎస్సై శ్రీనివాస్, బిఎస్ఎఫ్ ఇన్స్పెక్టర్ దళపతి, సబ్ ఇన్స్పెక్టర్లు మనోజ్ కుమార్, రాజన్ త్యాగి, కుల్దీప్ సింగ్ రాథోడ్ లు , రాయదుర్గం రూరల్ సర్కిల్, యుపిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి , శెట్టూరు, రాయదుర్గం

## నేడు సింహవాహనంపై శ్రీవారు

**కదిరి, మేజర్ న్యూస్ :** శ్రీ ఖాద్రి లక్ష్మీ నరసింహ స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా నేడు (శుక్రవారం) సింహ వాహనంపై భక్తులకు స్వామివారి దర్శనం ఇవ్వాలన్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు ఏవీ నరసింహాచా ర్యులు, ఆలయ ఈవో శ్రీనివాస్ రెడ్డిలు తెలిపారు. ఉద యం తిరువీధు లలో మండపోత్సవం నిర్వహిస్తారు. రాత్రికి శ్రీవారిని ప్రత్యేక పూలతో అలంకరణ గావించి సింహ వాహనం పై అధిరోహింపజేసి త్రి వీధిలలో ఊరేగించనున్నారు. ఈ కార్యక్రమానికి ఉభయదారులుగా పట్టణానికి చెందిన లక్ష్మీదేవమ్మ, రుక్మిణమ్మ, మాడిశెట్టి వీరయ్య, నిర్మలమ్మ, నరసయ్య, విజయలక్ష్మి, బెంగళూరుకు చెందిన నిరంజన్ లు వ్యవహరిస్తారు.



## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**- జిల్లా ఎన్నికల అధికారి కరుణ కుమారి**

**రాయదుర్గం, మేజర్ న్యూస్ :** రాయదుర్గం నియోజకవర్గం లో వాలంటీర్లు కానీ, సచివాలయ సిబ్బంది కానీ తదితర ప్రభుత్వ అధికార సిబ్బంది ఎవరైనా సరే ఎన్నికల ప్రచారంలో పాల్గొనడం గాని పోటీ చేసే అభ్యర్థుల వెంట తిరగడం లాంటి పనులకు ఉపక్రమిస్తే ఎన్నికల కమిషన్ అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుందని జిల్లా ఎన్నికల అధికారి కరుణ కుమారి తెలిపారు. గురువారం రాయదుర్గం పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం నందు ఆయా మండలాల ఎన్నికల అధికారులు అన్ని రాజకీయ పార్టీ నాయకుల తో కలిసి ఓటరు నమోదు ప్రక్రియ నకిలీ ఓటర్ల పైన పోలింగ్ రోజు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని రాజకీయ పార్టీ నాయకులు సాధారణ ఎన్నికలు దృష్ట్యా ఓటరు జాబితాపై ఏవైనా సందేహాలు ఉంటే తెలపండి మీ మీ పరిధిలో వయోవృద్ధులు పోలింగ్ కేంద్రాలకు వెళ్లే ముందు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఎన్నికల నిబంధన ప్రకారం నడుచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం నియోజకవర్గం 5 మండలాల సంబంధించిన ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న ఎస్పీ..

**కదిరి, మేజర్ న్యూస్ :** ఖాద్రి లక్ష్మీనరసిం హస్వామి బ్రహ్మో త్సవాలు అత్యంత వైభవంగా జరుగు తున్నాయి. అందులో భాగంగా శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి కుటుంబ సమేతంగా గురువారం స్వామివారిని దర్శించు కున్నారు. జిల్లా ఎస్పీ రాక సందర్భంగా ఆలయ ఈవో శ్రీనివా సరెడ్డి ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో ఎస్పీ తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. పూజల అనంతరం జిల్లా ఎస్పీ మాధవరెడ్డికి తీర్థప్ర సాదాలు అందజే యడంతో పాటు స్వామివారి చిత్రపటాన్నిఆలయ అర్చకులు బహుక రించారు. కార్యక్ర మంలో కదిరి డిఎస్పి శ్రీలత, ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు. అనంతరం నరసింహ స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా విచ్చేసి భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా చర్యలు చేపట్టాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని డిఎస్పి శ్రీలతకు జిల్లా ఎస్పీ ఆదేశించారు.



## 'పది' మాథ్స్ పరీక్షకు పటిష్ట ఏర్పాట్లు చేయండి...

**- టెలి కాన్ఫరెన్స్లో డిఇఓ వరలక్ష్మి ఆదేశాలు...**

అనంతపురం విద్య, మేజర్ న్యూస్ : పదవ తరగతి పరీక్షల్లో భాగంగా శుక్రవారం జరగనున్న మాథ్స్ పరీక్షకు జిల్లావ్యాప్తంగా ఉన్న 142 పరీక్షా కేంద్రాల్లో పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని డి ఈ ఓ వరలక్ష్మి ఆదేశించారు. గురువారం ఆమె ఎంఈఓ ( మండల ఎగ్జామినేషన్ ఆఫీసర్)లతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. వన్ టూ వన్ మాట్లాడుతూ.. లెక్కల పరీక్షకు ఎలాంటి ఏర్పాట్లు చేస్తున్నారని ఆరాదీశారు. ఎక్కడ ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా విజయ వంతంగా పరీక్షలు నిర్వహించాలన్నారు.



# సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందం..!

## – శింగనమల వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎం. వీరాంజనేయులు

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఇంటింటా ఆనందంగా ఉన్నారని ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని వీరభద్రకాలనీ, గిరిప్రసాద్, భాగ్యనగర్ లలో జిల్లా చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, ఆర్టీసీ జోనల్ పర్సన్ మాల్యవంతం మంజుల, పార్టీ జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తో కలిసి ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరించారు. ఐదేళ్ల జగనన్న పాలనపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రజలను కోరారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఇంటి దగ్గరికి పింఛన్ అందిస్తున్న వైసిపి ప్రభుత్వానికి తమ ఓటు వేస్తామని అవ్వా తాతలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. వీరాంజనేయులు మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలతో పేద, మధ్యతరగతి ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. ప్రజల అభిమానం చూస్తుంటే వైయస్ జగనన్న మరోసారి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం ఖాయంగా



కనిపిస్తుందన్నారు. టిడిపి పార్టీ పొత్తులతో మోసం చేయడానికి వస్తోందని ప్రజలు వారిని నమ్మే పరిస్థితుల్లో లేరని అన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న వీరాంజనేయులు, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న శంకర్ నారాయణను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## మీ ఆశీర్వాదం కావాలి..



అనంతపురం, మేజర్ న్యూస్ : గుంతకల్లు నియోజకవర్గం తెలుగుదేశం అభ్యర్థిగా గుమ్మనూరు జయరాం వారి కుటుంబ సభ్యులు గుంతకల్లు నియోజకవర్గం లో పామిడి మండలంలో గత ఐదు రోజుల నుండి సుడిగాలి పర్యటన చేస్తూ గురువారం కొండాపురం పెద్దలను పార్టీ నాయకులను ఈసారి మాకు మీ ఆశీర్వాదం కావాలి, ఎందుకంటే తెలుగుదేశం పార్టీ మాపై పెట్టిన నమ్మకాన్ని ఓమ్ము చేయకుండా పార్టీ కోసం పనిచేసే కష్టపడిన వారిని కూడా గుర్తుపెట్టుకుని కలుపుకు పోతామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జయరాం కుమారుడు ఈశ్వర్ నారాయణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ కత్తిరిమల ప్రభాకర్ చౌదరి, రంగస్వామి, లక్ష్మన్న, ఓబులేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రేపు ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ రాక...

### – విద్యాశాఖ అధికారులలో వణుకు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ అనంత జిల్లా పర్యటన ఖరారైంది. శనివారం ఉదయం 6:15 గంటలకు ప్రశాంతి ఎక్స్ప్రెస్ ద్వారా ఆయన అనంతపురం రైల్వే స్టేషన్ చేరుకుంటారు. తన పర్యటన సందర్భంగా పలు పాఠశాలలు, కళాశాలలను సందర్శించనున్నారు. పదవ తరగతి, ఓపెన్ స్కూల్ పరీక్షలు జరుగుతున్న నేపథ్యంలో ఆయన పర్యటన మరింత ప్రాధాన్యత సంతరించుకుంది.



**విద్యాశాఖ అధికారులలో వణుకు..**

విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ ప్రకాష్ జిల్లా పర్యటనకు వస్తున్నారంటేనే విద్యాశాఖ అధికారులలో తెలియని వణుకు కనిపిస్తోంది. సహజంగా ఆయన ఏ జిల్లాలో పర్యటించిన విద్యాశాఖ అధికారులు భయాందోళనకు గురవుతుంటారు. ఇటీవల అనంత జిల్లాలో పర్యటించిన సందర్భంలో ఆయన పలు పాఠశాలలను సందర్శించిన క్రమంలో పలు లోటు పాట్లను గుర్తించారు. ఇద్దరు ఉపాధ్యాయులను సస్పెండ్ చేయడంతో పాటు అప్పటి ఇంచార్జ్ డి ఈ ఓ గా ఉన్న నాగరాజు పై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన పర్యటనలో తన దృష్టికి వచ్చిన వాటిని సరిచేయని పక్షంలో తీవ్ర చర్యలు ఉంటాయని హెచ్చరించారు. మరి రేపు జరగనున్న ప్రిన్సిపల్ సెక్రెటరీ ప్రవీణ్ పర్యటన ఎన్ని మలుపులకు దారితీస్తుందో వేచి చూడాలి.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



డి హీరేహాల్, మేజర్ న్యూస్ : డి హిరేహల్ మండల పరిధిలోని హిర్దేహల్ క్రాస్ వద్ద ఎస్సై గురు ప్రసాద్ రెడి వారి సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేస్తుండగా, హిర్దేహల్ గ్రామానికి చెందిన శ్రీకాంత్ అనే వ్యక్తి కి చెందిన ఇసుక ట్రాక్టర్‌కు ఎటువంటి బిల్లులు లేకుండా అక్రమంగా తరలిస్తుండగా ఇసుక ట్రాక్టర్ ను అదుపులోకి తీసుకొని ముందు చర్య నిమిత్తం ఎమ్మార్వోకు పంపడమైనది.

## మామిడి చెట్లు దగ్ధం



పరిగి, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని పరిగి గ్రామంలో తోటలు అగ్నికి ఆహుతయ్యాయి. ప్రమాదం జరిగిందా, గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించారా అన్నది తేలాల్సి ఉంది. గ్రామానికి చెందిన రైతు బద్రీనాథ్, తోటలలో పండ్ల చెట్లు దగ్ధం కావడంతో రూ. 1 లక్ష దాకా నష్టం వాటిల్లింది. పరిగికి చెందిన 3.5 ఎకరాల్లో తోటలో 26మామిడి చెట్లు, 5 టెంకాయ చెట్లు, సూక్ష్మ సేద్య పరికరాలు ఆహుతయ్యాయి. దీంతో తనకు పెట్టుబడి నష్టం జరిగిందని బాధిత రైతు వాపోయారు. సమీప తోటలలోని రైతులు బద్రీనాథ్ కు సమాచారం ఇవ్వగా వచ్చి మంటలను ఆర్పివేశారు. వేసవి కావడం, మామిడి తోటలలో గడ్డి ఎండిపోవడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేస్తామని బాధిత రైతు తెలిపారు.

## ఆడబిడ్డకు ఆలూరు ఆర్థిక సాయం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని భాగ్యనగర్ నందు తల్లి తండ్రి లేని అనాధ పద్మావతి వివాహం కోసం 20,000 ఆర్థిక సహాయం చేసిన బుక్కరాయసముద్రం మండల ఇంచార్జ్ ఆలూరు రమణారెడ్డి , అదేవిధంగా అక్కడ ఉన్న కాలనీ సమస్యలను త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..




## గ్లోబల్ స్టార్ రామ్‌చరణ్ జన్మదిన వేడుకలు ప్రారంభం..

### – రామ్ చరణ్ ఫాన్స్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి దేవాలయంలో పూజలు..

**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలను వారం రోజులు ముందుగానే అఖిలభారత చిరంజీవి యువత రవణం స్వామి నాయుడు, రామ్ చరణ్ యువశక్తి పిలుపుమేరకు రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షులు భవాని రవికుమార్ సూచనలతో గురువారం ప్రారంభించారు. రామ్ చరణ్ ఫాన్స్ జిల్లా అధ్యక్షులు ఇమామ్ హుస్సేన్ ఆధ్వర్యంలో స్థానిక హౌసింగ్ బోర్డ్ ఆంజనేయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహణతో జన్మదిన వేడుకలు ప్రారంభమైనట్లు ఆయన తెలిపారు. ఈనెల 29వ తేదీ వరకు ప్రతిరోజు పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు హుస్సేన్ తెలిపారు. కార్యక్రమంలో సీనియర్ చిరంజీవి అభిమానులు, చలపతి, కాయగూరల లక్ష్మీప్రసాద్, జగదీష్, శామీర్, జెకె రమేష్, గోపాల్, గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ అభిమానులు జిల్లా ఉపాధ్యక్షుడు వరుణ్ జిల్లా కార్యదర్శి అక్కిరాజు సాగర్, జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ గణేష్, నగర ఉపాధ్యక్షుడు చిన్న, కార్యదర్శి సాయి, నగర ప్రధాన కార్యదర్శి చిరు, ఆరిఫ్ లోకేష్, చరణ్, సాయి చరణ్, జయరాం, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఎఫ్‌సిఆర్‌ఏను రెన్యువల్ చేయాలి



పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : కరువు జిల్లా అయిన ఉమ్మడి అనంతపురంలో బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆర్డిటి సంస్థకు ఎఫ్ సి ఆర్ ఏ ను వెంటనే కేంద్ర ప్రభుత్వం రెన్యువల్ చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ, విజిలెన్స్ మానిటరింగ్ సభ్యుడు పైపల్లి గంగాధర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ విదేశాల నుంచి దాతల సహకారంతో గత 50 ఏళ్లుగా రాయలసీమ జిల్లాలతో పాటు తెలంగాణలో కూడా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు ఆర్డిటి చేపడుతోందన్నారు. ఫాదర్ ఫెర్రర్ స్థాపించిన ఈ సంస్థ ఉచితంగా విద్య, వైద్య, గృహ నిర్మాణం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాలపై ఎంతో అభివృద్ధి చేస్తోందన్నారు. ముఖ్యంగా ఎస్సి, ఎస్టి, బీసీ, మైనార్టీ బడుగు బలహీన వర్గాల కోసం ప్రభుత్వాలు సైతం చేయని అభివృద్ధి ఆ సంస్థ చేపడుతోందన్నారు. దేశ విదేశాల దాతలు నిధులు అందించాలంటే ఎస్ సి ఆర్ ఏ ప్రతిఏటా కేంద్రం చేయాల్సి ఉంటుందన్నారు. ప్రత్యక్షంగా పరోక్షంగా వేలాదిమంది ఆ సంస్థ పై ఆధారపడి జీవిస్తున్నారు. 50 ఏళ్లు రెన్యువల్ చేస్తున్న కేంద్రం ప్రస్తుతం రెన్యువల్ చేయకుండా అడ్డుపడుతోందన్నారు. నిధులు రాకుంటే బడుగు బలహీన వర్గాలు ఎంతో నష్టపోతారన్నారు. వెంటనే చేయాలని ఆయన కోరారు.

## డిఎస్సీ పరీక్షలను ఎన్నికల ఫలితాల తరువాత నిర్వహించాలి..

### – ఎలక్షన్ కమిషనర్ కు యూవా వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ గైబువల్లి బహిరంగ లేఖ



**అనంతపురం విద్య, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మార్చి 30వ తేదీ నుండి ఏప్రిల్ 30 తేదీ వరకు నిర్వహించదలచిన డిఎస్సీ పరీక్ష తేదీలను రాష్ట్రంలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల పోలింగ్ తో పాటు ఎన్నికల ఫలితాలు వెలువడిన తరువాత తేదీలను ఖరారు చేసేవిధంగా ఏ.పి. స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్నుకు ఆదేశాలు జారీ చేయాలని కేంద్ర ఎన్నికల ప్రధాన మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీన కి మెయిల్ ద్వారా బహిరంగ లేఖ ద్వార విన్నవించినట్లు హిందీ సేవాసదన్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి, యూత్ ఎడ్యుకేషన్ ఎంప్లాయిమెంట్ అండ్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ గైబువల్లి తెలిపారు.

## రామలింగారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం

బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ : మండల కేంద్రంలోని ఇందిరమ్మ కాలనీ, గాంధీనగర్, గౌరయ్య కొట్టాల మాజీ జెడ్పిటిసి కాటప్ప గారి రామలింగారెడ్డి ఆధ్వర్యంలో టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగాబండారు శ్రావణి శ్రీ మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ సిక్స్ కు సంబంధించిన పథకాలను వివరిస్తూ, మహిళలకు అండగా ఉండేది టిడిపి ప్రభుత్వం అని ప్రజలకు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులుపశుపల హనుమంత రెడ్డి, శ్రీధర్ బాబు, మండల కన్వీనర్ అశోక్ కుమార్, ఓబుల్ పతి,మాజీ సర్పంచ్ లక్ష్మీనారాయణ, కేశన్న, పాల్గొన్నారు.



# వలస పక్షులు అవినీతిలో అనకొండలు

**-మీ ఐదు యేండ్ల అభివృద్ధిపై చర్చకు సిద్ధమా**

**- టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి సవితమ్మ సవాల్**

**-సమావేశానికి హాజరు కానీ పార్థసారథి, నిమ్మల వర్గం**

**గోరంట్ల, మేజర్ న్యూస్ :** పెనుగొండ నియోజకవర్గానికి వైఎస్ఆర్ పార్టీ నుంచి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయడానికి వలస పక్షులు వస్తున్నాయని అవి వలస పక్షులు కాదు అవినీతి కి అనకొండలు ప్రజలు అప్రమంతంగా ఉండాలని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సవితమ్మ పిలుపునిచ్చారు. స్థానిక ఎస్ ల్ వి ఫంక్షన్ హాలో జరిగిన తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఆమె హాజరయ్యారు. ఈ సమావేశానికి మండల వ్యాప్తంగా కార్యకర్థులు నాయకులు హాజరు అయ్యారు. ఈ సమావేశం లో ఆమె మాట్లాడుచు కళ్యాణదుర్గాని దోచుకొన్న వలస పక్షులు పెనుకొండ కన్ను వేసి దోచుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాయి దానిని ఆదుకోవలిసిన భాద్యత మన అదంరిమీద ఉన్నానారు. ఈ రాష్ట్రంలో వైఎస్ఆర్ పార్టీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటివరకు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అనేక కష్టనష్టాలను ఎదుర్కొంటు అనేక అక్రమ కేసులు వేధింపులను అధికమించి టిడిపి కోసం పనిచేశారని ఈ సైకో పోయి సైకిల్ రావాలంటే మరో రెండునెలలు అందరూ కష్టపడి పనిచేద్దామని సవితమ్మ పిలుపునిచ్చారు. అలాగే పెనుగొండ వైఎస్ఆర్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఉష్శ్రీ చరణ్ వలస పక్షి అని ఉష్శ్రీ కళ్యాణ దుర్గంలో అనేక అవినీతి అక్రమాలు చేశారని ఇక్కడ ఉషాశ్రీకి డిపాజిట్లు కూడా రావాలని సవితమ్మ పేర్కొన్నారు అలాగే ఉషాశ్రీ చేసిన అవినీతి అక్రమాలపై చేర్చకు సిద్ధమ అలాగే ఐదు సంవత్సరాల మీపార్టీ సాగించిన అవినీతి పాలనపై చర్చకు సిద్ధమా అని సవితమ్మ సవాల్ విసిరారు. గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో చేసిన అభివృద్ధి తప్ప వైఎస్ఆర్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎక్కడ కనిపించడం లేదని టిడిపి అభ్యర్థి సవితమ్మ ఎద్దేవాచేశారు. మీ ముఖ్యమంత్రి ఒక్క పరిశ్రమ తీసుకొని రాలేదని యువత కు ఉపాధి లేక వలసపోతున్నారని ఒక్క ఛాన్స్ అంటూ ప్రజలను నిలువునా ముంచారని సవితమ్మ ఆరోపించారు నవరత్నాలు పేరుతో జగన్ నయవంచన చేశారని ప్రజలు దోచుకోవడం దాచుకోవడం వైఎస్ఆర్ పార్టీ నాయకులకు పరిపాటిగా మారిందని బటన్ నొక్కి జనం నెత్తిన శఠగోపం పెట్టడం జరుగుతున్నారు రాబోయే ఎన్నికల్లో ప్రజలు అందరూ వివిఎం బటన్ నొక్కి శాశ్వితంగా జగన్ ఇంటికి పంపాలని సవితమ్మ ప్రజలకు పిలుపునిచ్చారు జగన్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఏ ఒక్కరు ఈ ప్రభుత్వంలో సుకంగా లేరని సవితమ్మ పేర్కొన్నారు. చంద్రబాబు విజన్ ఉన్న నాయకుడు అని మళ్ళీ ఆయన ముఖ్యమంత్రి అయితే ఈ రాష్ట్రం అన్ని విధాలా అభివృద్ధి చెందుతుందని సవితమ్మ విజ్ఞప్తి చేశారు రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు కష్టపడి పని చేసి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని అప్పుడే ఈ రాష్ట్రం బాగుపడుతుందని తెలుగుదేశం పార్టీ నాయకులు కోరారు. తనకు గ్రూపు రాజకీయాలు కానీ ఇంచార్జిలు కానీ లేరని ప్రజలు ఏదైనా సమస్యలు ఉంటే నేరుగా నాతో ఏపుడైన కలవచ్చు అంటూ సవితమ్మ పార్టీ శ్రేణులకు విన్నవించారు. గోరంట్ల అంటే తెలుగుదేశం పార్టీకి కంచుకోట లాంటిది ఇక్కడ ప్రజలు చూపిస్తున్న ఆదరాభిమానాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా సవితమ్మను పలువురు నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి దుశ్శాలతో సత్కరించారు. అయితే మాజీ ఎమ్మెల్యే పార్థసారది వర్గీయలు మాజీ ఎంపి నిమ్మల క్రిష్టప్ప వర్గీయలు అధికమంది హాజరు కాకా పోవడం చర్చనియాంశంగామారింది. అలాగే కాంగ్రెస్ పార్టీ నాయకులు రాజారెడ్డి ఆధ్వర్యంలో వైయస్సార్సీపీ కార్యకతలు కాంగ్రెస్ కార్యకర్తలు పలువురు తెలుగుదేశం పార్టీ లోనికి చేరగా సవితమ్మ వీరికి పార్టీ కండువా వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పరిశీలకుడు నరసింహులు, అంబికా లక్ష్మీనారాయణ, పార్టీ మండల కన్వీనర్ సోము మాజీ ఎంపిపి విద్యాధరణి, యువ శేఖర్, బాలకృష్ణచౌదరి, పూలేరుమాజీ సర్పంచ్ నరేష్, కమ్మవారిపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు ఉత్తమ్ రెడ్డి, మాజీ కన్వీనర్ సుబ్రహ్మణ్యం, బీరే వేణు, ఉప సర్పంచ్ సుబ్బారాయుడు, మైనార్టీ యువ నాయకుడు ఉమర్ ఖాన్, వడ్డెర సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి వేముల గోవిందరాజులు, బొబ్బిలి రామ్మోహన్, గంగదేవిపల్లి ఓబుల్ రెడ్డి, బూదిలి లక్ష్మీపతి, మాజీ సర్పంచ్ రవి నాయక్, మాజీ వైస్ ఎంపిపి భాస్కర్ రెడ్డి, రూషబాదేవుడు, గుమ్మయ్యగారిపల్లి కమ్మ హరి, కమ్మ ప్రకాష్, జెరిపిటి సురేంద్ర, టైలర్ నరసింహులుతో పాటు టిడిపి, జనసేన పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



